2014 ఏప్రిల్

# పరిశుద్ధత

ఆధ్యాత్మిక మాసపత్రిక

ప్రధాన సంపాదకులు :

**రెవ.డా॥ కె. జోసఫ్**

సర్క్యులేషన్ :

**సామ్రాట్ కొడవటికంటి**

**చందా వివరములు :**

సంవత్సర చందా రూ. 100/-

పోషక చందా రూ. 500/-

జీవిత చందా రూ. 1000/-

విడి ప్రతి రూ. 10/-


**మా చిరునామా :**

ఎడిటర్

పరిశుద్ధత

పోస్‌బాక్స్ నెం. 28

ఒంగోలు - 523001

ఫోన్ : 08592-231281


## లోపలి పేజీల్లో...


| | | |
|---|---|---|
| సంపాదకీయం | | 02 |
| | ఎడిటర్ | |
| అపొస్తలుడు | కొడవటికంటి | 03 |
| లియో టాల్‌స్టాయ్ (మనుష్యులు దేనివలన జీవిస్తారు) | | |
| | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 05 |
| క్రైస్తవులు భయపడతగునా | | |
| | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 07 |
| దేవుడు చేసిన అద్భుత సాక్ష్యము | | |
| | పాస్టర్ దేవదాసు, ఈతముక్కల | 11 |
| ది డే ఆఫ్ రిడమ్షన్ గుడ్‌ఫ్రైడే కాదు | | |
| | రెవ.డా.కె.జోసఫ్‌గారు | 13 |
| బాప్టిస్టు సంఘ క్లుప్త చరిత్ర | | |
| | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 15 |
| బైబిల్ అనువాదం | | |
| | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 17 |
| యేసుక్రీస్తు మరణం ద్వారా క్రొత్తనిబంధన | | |
| | రెవ.డా.కె. విక్రాంత్‌గారు | 20 |
| ఆయనతో సహవాసము | | |
| | శ్రీమతి మాధురిమరియన్ | 22 |
| అక్షరయజ్ఞం - బైబిల్ క్విజ్ | | |
| | శ్రీమతి కె.ప్రసన్న పరాక్రమ్‌గారు | 24 |


**India Evangelistic & Relief Fellowship**

| **EVANGELISM** | **RELIEF** |
|---|---|
| Church Planting | Orphanage |
| Evangelestic, Crusades | Child Development Centers |
| Pastor's Seminars | Education (U.C.L.I. Schools) |
| Youth Ministry | Widows & Leprosy Care |
| T.V.Ministry | Medical Assistance |
| Magazine Ministry | Help in Natural Calamity |
| Audio Ministry | Flood Relief |
| Jail & Prison Ministry | Mobile Medical Ministry |
| IERF International | Children Care Ministry |
| Hanna Women Ministries | |


**ప్రకటన రేట్లు**

| | | |
|---|---|---|
| టైటిల్ 4వ పేజీ | ..... | రూ. 3,000/- |
| టైటిల్ 3వ పేజీ | ..... | రూ. 2,000/- |
| లోపలి పేజీ | ..... | రూ. 1,000/- |

# సంపాదకీయం



ప్రభునామమునకు స్తోత్రం

పరిశుద్ధుడైన దేవుడు మానవుల రాజ్యములపైని అధికారియైయుండి తానెవరికి అనుగ్రహింప నిశ్చయించునో వారికనుగ్రహించుననియు ఆయా రాజ్యములపైన అత్యల్ప మనుష్యులను ఆయన నియమించుచున్నాడనియు మనుష్యు లందరు తెలిసికొనునట్లు ఈలాగు జరుగును.

ఈ మాటను దేవుడు తన దాసుడైన దానియేలుతో, నెబుకద్నెజరు రాజుతో చెప్పిన తర్వాత 32 సంవత్సరాలలో నెబుకద్నెజరు మనుమడైన బెల్షస్సరు నొద్దకు దానియేలు రాత్రిపూట కల చూపించినప్పుడు మహోన్నతుడగు దేవుడు మానవుల రాజ్యములలో ఏలుచు ఎవని స్థాపించగోరునో వాని స్థాపించునని (నెబుకద్నెజరు) తెలిసికొను వరకు అతడు అడవి గాడిదల మధ్య నివశించుచు పశువులవలె గడ్డి మేయుచు ఆకాశపు మంచు వలన తడిసిన శరీరముగల వాడాయెను అని చెప్పాడు.

తర్వాత బెల్షస్సరు రాజును హెచ్చరించాడు. ఆ రాత్రియందే కల్దీయుల రాజగు బెల్షస్సరు హతుడాయెను. దానియేలు గ్రంథమందు ఈ సంఘటన 2570 సంవత్సరాలకు పూర్వము వ్రాయబడినప్పటికీ అది ఈ రోజుకోసం చదివేవారు ఏ దేశపు వారైతే ఆ దేశంకోసం వ్రాయబడింది. ఇప్పుడు నేను వ్రాస్తున్న సమయము కొరకు నువ్వు చదివే సమయము కొరకు కూడా బైబిలు గ్రంథము వ్రాయబడింది.

యేసుప్రభువు ఇలా అంటున్నాడు. భూమి ఉత్పత్తియైన కాలమునకు పూర్వము నేను నియమింపబడితిని.... భూమి యొక్క పునాదులను నిర్ణయించినప్పుడు నేను ఆయన యొద్ద ప్రధానశిల్పినై అనుదినము సంతోషించుచు నిత్యము ఆయన సన్నిధిని ఆనందించుచుంటిని. సామె. 8:23-30. సమస్తము ఆయన మూలముగా కలిగెను. కలిగియున్నదేదియు ఆయన లేకుండా కలుగలేదు. యోహాను 1:2,3.

అగ్రిప్ప హేరోదు క్రీ.శ.44లో రాజుగా దేవునితో నియమింపబడ్డాడు. అతను రాజుగా నియమించబడటానికి సీజరు దగ్గర ఎన్ని కుతంత్రాలు పన్నాడో అందరికి తెలుసు. అతను యేసుప్రభువుకు మొదటి హతసాక్షియైన యాకోబు తలగొట్టించి, పేతురును చెరసాలలో ఉంచాడు. అయితే దేవుడు పేతురును తప్పించాడు. సంఘమంతా ఇంక అందరు చంపబడతారని నమ్మేరు. అయితే అగ్రిప్ప తన రాజధానియైన సిసారియాకు తిరిగి వచ్చన పదిరోజులలోనే దేవుడు అతని మొత్తినందున పురుగులు పడి చనిపోయాడు.

పాతనిబంధన రాజులలో దేవుని ఎక్కువగా ప్రేమించిన వాడు హోషేయ. హోషేయ పుట్టక ముందు 300 సంవత్సరాలకు ముందే హోషేయ పుట్టుకని దేవుడు బయలు పరచాడు. అయినను దేవుని చిత్తము కాకుండా ఐగుప్తు రాజైన ఫరోనెకో మీదకు యుద్ధానికి వెళ్ళాడు. నెకో అతని వారించారు. అయినా మాట విననందున అప్పుడే మరణించాడు.

కాబట్టి రాజ్యము అంటే మానవులందరు దేవుని పిల్లలు. వాళ్ళని మోసంచేసి రాజ్యము సంపాదించగలమని ఎవరైనా ప్రణాళికలు వేస్తే అది ఇంతవరకు ఎక్కడా నెరవేరలేదు. నా వయసున్న వాళ్ళందరికి తెలుసు మన దేశానికి స్వాతంత్ర్యము వచ్చిన నాటనుండి నేటి వరకు అన్ని ప్రాంతాల వారు ఎన్నుకొనిన నాయకులు తర్వాత ఈ లోకము నుండి మాయమయిపోయారు.

అయితే మనం దేవుడిచ్చిన ఈ గొప్ప ఓటు హక్కును ఏ ప్రాతిపదికన ఉపయోగిస్తున్నాము? కులమా? ధనమా? లేక పదిమంది ప్రయోజనము కొరకు కాక మన స్వార్ధానికి ఉపయోగిస్తున్నామో దేవుడు చూస్తున్నాడు. మన బాధ్యతను మనం సక్రమముగా ఉపయోగిస్తున్నామో లేదో మనమే సాక్ష్యము. బైబిలు ప్రకారము మన బాధ్యత ఏమిటంటే పౌలు చెప్పినట్లు మనము సంపూర్ణ భక్తియు మాన్యతయు కలిగి నెమ్మదిగాను సుఖముగాను బ్రదుకు నిమిత్తము అన్నిటికంటే ముఖ్యముగా మనుష్యులందరి కొరకును రాజుల కొరకును విజ్ఞాపనములును ప్రార్ధనలును యాచనలును కృతజ్ఞతా స్తుతులును చేయవలెనని హెచ్చరించుచున్నాను.

**- ఎడిటర్**

సీరియల్

# అపొస్తలుడు

**– కొడవటికంటి**

ఇపుడు మరలా మెగిద్దో ముఖ్య రహదారి మీదకు వచ్చాడు. విశాలమైన దారి. రోమా సామ్రాజ్య పరిపాలనకి గుర్తులు ఈ రహదారులు. ఎంత చక్కని రహదారులు! ఈ బాట మీద ఎంతసేపు నడచినా అలసట తెలియదు అనుకొన్నాడు. తార్సు పట్టణం ఇప్పటికి నూట ఇరవై (120) సంవత్సారాల క్రితం రోమా పరిపాలనలోకి వచ్చిన నాట నుండి అది స్వతంత్ర రాజ్యమే. కాని పాలస్తీనా అలా కాదు. ఇక్కడి ప్రజలు తార్సు ప్రజలవంటి వారు కాదు. రోమీయులు ఇక్కడకు రాకపోతే పాలస్తీనా ఇంకా మురికి కూపం గానే ఉండేది.

సాయంకాలం నాలుగు కావస్తున్నది. చల్లగా ఉంది. అక్కడ ఉన్న చిన్న కార్ఖానా వద్ద కొంచెం విశ్రాంతి తీసుకోవాలి అనుకొన్నాడు. అక్కడ ఒకే ఒక పానీయశాల ఉంది. సౌలు ఆ పానీయశాల ముందు ఎత్తు పలక మీద కూర్చున్నాడు. ఒక్క అరగంట కూర్చుంటే మళ్ళీ 10 కి.మీ. నడవాలి అనుకున్నాడు. ఎదురుగా ఉన్న కుర్రవాని చేతిలో చిల్లర డబ్బులు ఉంచాడు. ఆ కుర్రవాడు ఒక గ్లాసు నిండా ద్రాక్షరసం తెచ్చి సౌలు కెదురుగా ఉన్న బల్లమీద ఉంచాడు. సౌలు తన చేతిలోనికి ఆ గ్లాసు తీసుకొని ద్రాక్షరసమును వాసన చూసాడు. అంతగా పులియలేదు. కాని, ఒక్క గ్లాసుకంటే ఎక్కువ తీసుకొంటే మత్తు వస్తుంది అనుకొని గ్లాసులోనిది తాగేశాడు. తర్వాత “ఇంకా కావాలా?” అని ఆ అబ్బాయి అడిగాడు. సౌలు వద్దని సైగచేస్తూనే పడమటి నుండి వచ్చే రథం వైపు చూస్తూ ఉన్నాడు.

అది చాలా ఖరీదయిన గుర్రాలతో వస్తుంది. నాలుగు గుర్రాలు ఉన్నాయి. కాబట్టి రోమా సైనికులలో ప్రముఖుడు అయివుండాలి. చాలా వేగంగా వెళ్ళిపోయింది. లోపల ఎవరున్నారో, ఎంతమంది ఉన్నారో తెలియకుండా పరదాలు ఉన్నాయి. రథం వెనక ఆరుగురు రౌతులు వారి గుర్రాల మీద వెంబడిస్తున్నారు. పది నిమిషాలలో తూర్పునుండి మరియొక రథం వస్తుంది. అయితే అది సైనిక శిక్షణ కోసం తయారయినది. దానిలో ఇద్దరు మాత్రమే ఉండగలరు. ఎంతసేపయినా నిలుచునే ఉండాలి. చాలావేగంగా వచ్చినా పానీయశాల వద్దకు వచ్చి ఆగిపోయింది. ఒక యువకుడు పరిగెత్తుకుంటూ వెళ్ళి గుర్రాల మూతి దగ్గర కళ్ళాలు పట్టుకొంటుంటే రథం నడుపుతున్న రోమీయుడైన యువకుడు పూర్తి సైనిక దుస్తులతో దిగి బయటనే ఉన్న కుర్చీ మీద ఒక కాలు ఆనించి, లోపలికి సైగచేసాడు. కానీ అప్పటికే ఖరీదయిన పాత్రలో ద్రాక్షారసంతో ఆ పానశాలాధిపతి ఎదురయ్యాడు. సైనికాధికారి చాలా మర్యాదగా ఆ పాత్ర అందుకొని డబ్బులు అందించాడు.

ఎక్కువ భాగం రోమా సైనికులు మర్యాదగానే ప్రవర్తిస్తారు. చాలాదూరం నుండి ప్రయాణం చేస్తూ ఉన్నారేమో, చాలా అలసిపోయాడు. గుర్రాలు కూడా అలసిపోయి ఉన్నాయి. త్రాగుటం ఒక్క క్షణంలో ముగించి ఆ పాత్ర బల్లమీద పెడుతూ తననే చూస్తున్న సౌలుపై తన చూపు నిలిపాడు. తర్వాత చిన్నగా ధరహాసం చేసి సౌలు కూర్చున్న పలక మీద కూర్చున్నాడు.

సౌలు మర్యాద సూచకంగా లేచి ప్రక్కకు జరిగి వంగి నమస్కారం చేసి కూర్చున్నాడు. అతని తలమీద ఉన్న కిరీటం వంటి టోపి రంగును బట్టి అతను శతాధిపతి అని తెలుస్తుంది. రోమా సైనికులు ప్రపంచంలో ఏ మూల ఉన్నా వారి కట్టుబాట్లు, వస్త్రధారణ పద్ధతులు అన్నీ ఒకే విధంగా ఉంటాయి. అర్ధశతాధిపతి అవ్వాలంటే కనీసం ఐదు సంవత్సరాలయినా ఉద్యోగమును ఏ మచ్చా లేకుండా చేయాలి. అంతవరకు అతనికీ, రోమీయుల వద్ద ఉండే బానిసలకు ఏ భేదము ఉండదు. రోమా పట్టణంలో అయితే మరీ హీనమయిన స్థితి. విదేశములలో (రోమా ప్రభుత్వము క్రింద ఉన్న విదేశాలు) ఉద్యోగము అయితే కొంత స్వేచ్ఛ, కొంచెం డబ్బు దొరుకుతాయి. అందువలన సైనికులు విదేశాలలో ఉద్యోగానికి ఇష్టపడతారు. తక్కువ జీతాలు ఉండటం వలన అర్ధశతాధిపతి అయ్యేవరకు వివాహం

చేసుకోరు. రోమా సైన్యం అంతటిలో ఒక్క యూదుడు కూడా ప్రవేశించడు. మొదటి కారణం యూదులు మహాకర్కశంగా రోమీయులను ద్వేషిస్తారు. రెండవది రోమీయులు యూదులను ఎప్పుడూ విశ్వసించరు. కాని వారి ఆచార వ్యవహారాలలో, దేనిలో కూడా తలదూర్చరు.

సైనికాధికారి చప్పట్లు కొట్టి వేరొక గ్లాసు పానీయం అని సైగ చేసి సౌలును చూసాడు.

"ఈ ప్రాంతం కాదు గదా?" అన్నాడు పలకరింపుగా.

తనని గురించి "యూలి" అని చెప్పుకొన్నాడు.

"సౌలు– తార్సు" అని గ్రీకు భాషలో జవాబిచ్చినపుడు యూలి ఆశ్చర్యంగా కనురెప్పలు పెద్దవి చేసి సౌలు భుజం మీద చేతులు వేస్తూ రోమా పౌరుసత్వం కదా! అన్నట్లు చూసాడు.

"నేనొక్కడినే కాదు, తార్సు పట్టణమంతా రోమా పౌరుసత్వమే" అంటూ చాలాకాలం క్రితం తెలిసిన వ్యక్తిలో అనుభూతి పొందాడు సౌలు.

"ద్రాక్షరసం తీసుకోరా!" అడిగాడు యూలి.

"తీసుకున్నాను. ఇకచాలు" అన్నాడు సౌలు.

"ఎక్కడిదాకా వెళ్తున్నారు?" అని అడిగాడు.

"యెరూషలేము. అయితే ఓడ హియిఫాలో ఈ రోజు ఆగుతుంది. కర్మేలును చూద్దామని వచ్చాను" అంటూ, ఎదురుగా నిలుచున్న ఒక వ్యక్తిని చూస్తున్నట్లుగా కర్మేలును చూస్తూ చెప్పాడు సౌలు. ఈసారి రోమా భాషలో మాట్లాడాడు. అయితే ఎదుటి వ్యక్తి రోమీయుడు కాబట్టి ఆ భాషలో మాట్లాడాడు. తన భాషాజ్ఞానం చూపించటానికి కాదని యూలి గ్రహించాడు. సౌలును చూడగానే గౌరవం కలిగింది. సౌలు తనతో మాట్లాడుతున్నప్పుడు యూలి రథాన్ని దగ్గరకు తెమ్మని యవనస్తున్ని పిలిచాడు. అతను రథాన్ని గుండ్రంగా త్రిప్పుతూ యూలి దగ్గరకు తెచ్చాడు. యూలీ హుషారుగా ఒక అంగలో వెనకనుంచి రథంలో నిలుచుని, ఆ యువకుని చేతిలో ఒక షెకెలు ఉంచాడు. అతను కృతజ్ఞతతో తలవంచాడు.

ఒక్క ఉదుటన గుర్రాల్ని వదలటానికి కళ్ళాలు వదలబోయిన యూలి ఏదో గుర్తుకు వచ్చిన వానిలా ఆగి సౌలును చూసి "రండి!" అన్నాడు.

యూలి మాట, ప్రవర్తన గమనించిన సౌలు అతనీ ప్రవృత్తిలో సహాయం చెయ్యగలిగితే తప్పించుకొని పోయేవాడు కాడు గనుక తనని రథం లోనికి పిలుస్తాడు అని అనుకొంటుండగా ఆ పిలుపు వచ్చినప్పుడు నవ్వుతూ, రథం ఎక్కి ప్రక్కన ఉన్న ఇనుప కడ్డీని గట్టిగా పట్టుకున్నాడు.

"ఇంకా దాదాపు పదహారు కిలోమీటర్లు దూరం వెళ్ళాలి కదా!" అన్నాడు సౌలు.

"ఔను!" అని ఆగి "మీరెందుకు బండి ఎక్కుతూ నవ్వారు?" అడిగాడు యూలి.

సౌలు కొంచెం ఇబ్బందిగా ముఖం పెట్టాడు. అది చూసి యూలి మొఖం అటు త్రిప్పుకున్నాడు.

సౌలు "ఏమిలేదు, మీరు బండి ఎక్కడానికి నన్ను పిలుస్తారు అని అనుకున్నాను. అలాగే పిలిచారు. అంతేకాదు, ఒకవేళ మీరు పరధ్యానంగా ఉండి కొంచెం దూరం వెళ్ళినా 'వెనక్కు తిరిగి' వచ్చి నన్ను ఆహ్వానించేవారే" అన్నాడు సౌలు.

సౌలు మాట్లాడుతున్నంత సేపు యూలి – సౌలు ముఖాన్ని చూస్తూనే ఉన్నాడు. సౌలు – ఎదురుగా ఉన్న రోమా రహదారిని చూస్తూ మాట్లాడుతూ ఉన్నాడు. అలా మాట్లాడుతూనే, యూలి చేతిలోని గుఱ్ఱపు పగ్గాలు కొంచెం లాగి, అవి నెమ్మది అయిన తర్వాత మళ్ళీ పగ్గాలు వదిలాడు. అందువలన రథం ఒక కాలువ సప్టావద్ద పెద్ద కుదుపు తప్పించుకొన్నది. రథం వేగం తగ్గించేందుకు గుఱ్ఱం పగ్గాలమీద కదిలిన సౌలు వ్రేళ్ళు మెలకువ చూసి యూలి మరలా ఆశ్చర్యపోయాడు.

"మీకు రథం నడపడం బాగా వచ్చును" అన్నాడు సౌలుతో.

"నాకు తార్సులో ఇటువంటిది, ఇందకంటె పెద్దది కుటుంబ సభ్యులకు ఒకటి – మొత్తం రెండు రథాలు ఉన్నాయి. నా రథం నేను నడుపుకుంటాను" అని చెప్పాడు సౌలు.

**(సశేషం)**

**సీరియల్**

# మనుష్యులు దేని వలన జీవిస్తారు 2

## (లియో టాల్‌స్టాయ్)

మనము సహోదరులను ప్రేమించుచున్నాము గనుక మరణములో నుండి జీవములోనికి దాటియున్నామని ఎరుగుదుము. ప్రేమలేనివాడు మరణమందు నిలచి యున్నాడు. **1యోహాను 3:14**

చెప్పులు కుట్టుకొని జీవించే సైమన్‌కు సొంత ఇల్లు కాని, పొలంకాని లేవు. భార్యాబిడ్డలతో ఓ చిన్న పూరిపాకలో నివశిస్తున్నాడు. అతని సంపాదన అంతా అతని తిండికి మాత్రం సరిపోతున్నది. రెండు సంవత్సరాలుగా చలికోటు కొనుక్కోవాలని డబ్బు దాచిపెడితే ముప్పై రూపాయలు మాత్రం అయినవి. ఓ రోజు సంతకివెళ్ళి చలికోటు కొనాలని ఆ ముప్పయి రూపాయలు భార్య చేతిలో నుండి తీసుకొని మధ్యాహ్నం బయలుదేరాడు. సంత ఊరిలో ఓ ఆసామి యాభై రూపాయలు బాకీ ఉన్నాడు. కనుక ఆ డబ్బు ఈ డబ్బు ఎనభై రూపాయలతో చలికోటు కొనాలని అతని ప్లాను. కాని అతని ఇంటివద్ద అతను దొరకలేదు. మరొకతను ఎనిమిది రూపాయలు ఇచ్చాడు. చెప్పులు కుట్టమని పాత చెప్పులు కూడా ఇచ్చాడు. ఆ చెప్పులు చేతికర్రకు తగిలించుకుని బయలుదేరాడు. ఇక చలికోటు కొనుక్కునేది లేదు కనుక చీకటి పడుతున్నది కనుక ఇంటి బాట పట్టాడు. దారిన సారాయికొట్టు వద్ద ఎనిమిది రూపాయలు ఖర్చుచేశాడు. సారాయి తాగిన తర్వాత శరీరంలోని చలి తగ్గింది. చలికోటు తీసుకొని రాకపోతే భార్య 'మాత్రియోనా' తగువు లాడుతుంది అనే భయం కూడ చలితోపాటు శరీరంలో నుండి పోయింది.

రోడ్డు మూలలో ఓ దేవాలయం దగ్గర ఆగి దండం పెట్టుకొని ఆ ప్రక్కమూలలో ఏదో తెల్లటి రూపం ఉన్నట్లు గ్రహించి గబగబ నడవడం మొదలుపెట్టాడు. కాని మనసులో ఆ తెల్లగా ఉన్నది ఓ మనిషి అనుకొని వెనక్కు తిరిగి వచ్చాడు. ఓ యవ్వనస్తుడు తెల్లగా ఉన్నాడు. జానెడు గుడ్డ కూడా లేదు. చేతులు కాళ్ళు ముడుచుకొని తల వంచుకొని కూర్చున్నాడు.

సైమను దగ్గరగా వచ్చాడు. ఆ యువకుడు కనులెత్తి సైమన్‌ని చూశాడు. ఆ ఒక్క చూపు చాలు. సైమన్‌కి అతని మీద ప్రేమ కలిగింది.

కర్రకు తగిలించి ఉంచిన షూస్ అతనిముందు వేసి తను ధరించిన పై కోటు తీసి "ఇది వేసుకో" అని అతనికి అందించాడు. "నా వెంటరా! ఈ కర్ర పట్టుకుని నడువు" అంటూ "నీ పేరేంటి? ఏ ఊరు?" అన్నాడు. కాని ఆ యవ్వనస్తుడు ఏమి మాట్లాడలేదు. అతను ఏమి మాట్లాడక పోవడం చూసి "సరే! ఇప్పుడు ఇక్కడికి ఎలా వచ్చావు?" అన్నాడు. కాని ఆ యవ్వనుడు "నేను చెప్పలేను" అని, "కాని దేవుడు నన్ను శిక్షించాడు" అన్నాడు.

దూరాన్నుండే సైమన్ భార్య మాత్రియోనా భర్త కోసం ఎదురుచూస్తూ ఉంది. ఈపాటికి సంత ముగిసిపోయి ఉంటుంది. ఇంత ఆలస్యం ఎందుకో అనుకుంటూ చూసింది. దూరంలో చీకట్లో ఏదో తెల్లగా నడుస్తున్నట్లు అనిపించింది. ప్రక్కనే సైమన్ ఉన్నాడు. సైమన్ కోటు అతని మీద కప్పి ఉండటం చూసింది. సైమన్ ఆ యవ్వనస్తుని చేయి పట్టుకొని ఇంట్లోకి తీసుకొనివచ్చాడు. బెంచిమీద కూర్చోమన్నాడు. సైమన్ దగ్గర సారాయి వాసన వస్తోంది. చలికోటు లేదు. పైగా తనకోటు ఆ కుర్రాడికి కప్పాడు. వానికి తలమీద టోపీ కూడా లేదు. మాత్రియోనా కోపంతో ఊగిపోయింది.

"మాత్రియోనా! భోజనం పెట్టు" అన్నాడు సైమన్ బల్లమీద కూర్చుంటూ. మాత్రియోనా ఆ యవ్వనస్తుని చూస్తూ "భోజనము ఉంది, కానీ నీలాంటి త్రాగుబోతులకు కాదు" అన్నది. "నువ్వు కోటు కొనడానికి సంతకి వెళ్ళి ఓ దిగంబర స్వామిని ఇంటికి తెచ్చావు" అన్నది.

"నోరు పారేసుకోమాక. మనకు డబ్బులు ఇవ్వవలసిన వాడు దొరకలేదు. అంతేకాకుండా ఈ అబ్బాయి విషయం తెలియకుండా ఏమి మాట్లాడవద్దు" అంటూ తన జేబులో నుండి ముప్పయిరూపాయలు తీసి ఇచ్చాడు.

"నా దగ్గర ఉన్న చిల్లరతో త్రాగాను. చలి అంత ఎక్కువగా ఉన్నది" అన్నాడు.

మాత్రియోనా తన పెండ్లియైన నాటనుండి ఆమె పడుతున్న కష్టాలన్నీ ఏకరువు పెట్టసాగింది.

''మాత్రియోనా! నామాట విను'' అంటూ యవ్వనస్తుడు తనకు ఎలా తారసపడ్డాడో అంతా చెప్పాడు.

"కాని గుర్తుంచుకో చలిలో గుడ్డలు లేకుండా ఆ మనిషి చచ్చిపోతే మనకు పాపం కదా! మనందరము ఏదో ఒకరోజు చనిపోయేవాళ్ళమే! దేవుడు చూస్తున్నాడు" అన్నాడు.

మాట్రియోనా చాలాసేపు అలానే నిలుచునిపోయి, ప్రక్కన డబ్బాలోంచి రొట్టెతీసి బల్లమీద పెట్టింది. సైమన్ రొట్టెను రెండుగా చేసి "రా నాయనా! తిను" అన్నాడు. ఆ యవ్వనుడు రొట్టె చేతపట్టుకున్నాడు. తలవాల్చి ఉన్నాడు. మాట్రియోనాకు అతనిని చూసే కొలది అతని మీద జాలి కలిగింది. గిన్నెలో ఉన్న కొంచెం కూరకూడ దగ్గర పెట్టింది.

ఇప్పుడు ఆ యువకుడు నిదానంగా మాట్రియోనా వైపు చూశాడు. నవ్వాడు. ఒక్కక్షణం ఇప్పుడు అతని ముఖం ప్రశాంతమైనది. రొట్టె తిన్న తర్వాత సైమన్ "ఇప్పుడు చెప్పు నువ్వు ఏ ప్రాంతపు వాడివి?" అన్నాడు.

"నేను ఈ ప్రాంతపు వాడి కాను. నన్ను దేవుడు శిక్షించాడు" అన్నాడు.

మాట్రియోనా మరో పాత చొక్కా పెట్టెలోనుంచి తీసి ఆ యవ్వనునికి ఇచ్చింది. అతను కృతజ్ఞతగా చూశాడు. ఆ చూపు మాట్రియోనా ఎన్నడూ మర్చిపోలేదు.

పండుకొనిన తర్వాత "సైమన్! రేపటికి మనకు రొట్టె లేదు" అన్నది. సైమన్ ఏమి మాట్లాడలేదు. "నువ్వు అందరికి అన్నీ ఇస్తావు. మరి దేవుడు నీకేమి ఇవ్వడేం?" అన్నది.

సైమన్ మాట్రియోనా వైపు తిరిగి ''నిన్ను నాకిచ్చాడుగా" అన్నాడు.

మాట్రియోనాకు ఆ అబ్బాయి గుర్తుకు వచ్చాడు. పాపం అనుకొన్నది.

తెల్లవారిన తర్వాత ఆ అబ్బాయి ఇంటి వసారాలో సైమన్ ప్రక్కన కూర్చున్నాడు. కొంచెంసేపు సైమన్ చెప్పులు కుట్టడం చూసి, "నేను కుట్టేదా?" అన్నాడు. సైమన్ అతనిని చాలాసేపు తేరిచూసి ఆరె, దారం, కత్తి చేతికిచ్చాడు.

అరగంట తర్వాత చాలా అనుభవం ఉన్నవాని వలె చెప్పులు బాగుచెయ్యడం చూసి తృప్తిగా గోడకి ఆనుకున్నాడు సైమన్. ఆరునెలలు గడిచేటప్పటికి సైమన్ చెప్పుల కొట్టులో మంచి అనుభవం కల్గిన పనివాడు ఉన్నాడని గ్రామగ్రామాల నుండి జనం వస్తున్నారు. సైమన్‌కి ఆదాయం బాగా పెరిగింది. ఈ క్రొత్త యవ్వనస్తుడు మరీ అవసరం అనిపిస్తే తప్ప ఎవ్వరితోను మాట్లాడేవాడు కాదు. ఆ యవ్వనస్తుని పేరు మిఖాయేలు.

ఒకరోజు ఉదయాన్నే సైమన్, మిఖాయేలు పనిచేసుకొంటుంటే ఓ ఖరీదయిన రథం వారి కొట్టుముందు ఆగింది. చాలా ధనవంతుడైన పెద్దమనిషి అందులో నుండి దిగాడు. సైమన్ ఇంట్లోకి వచ్చాడు. సైమన్ ఓ స్టూలు ఆయనకొరకు వేశాడు. అతను అందులో కూర్చుంటూ ప్రక్కన వచ్చిన కుర్రవాని చేతిలోనుండి ప్యాకెట్ విప్పదీసి ఖరీదయిన చర్మం తీసి బల్లమీద ఉంచి, "ఇది చాల ఖరీదయినది. దీనిని జర్మనీనుండి తెప్పించాను. నాకు బూట్లు కుట్టాలి. అవి ఒక సంవత్సరం అంతా పనిచెయ్యాలి. అలా కుట్టగలిగితే మీకు చాలా డబ్బు ఇస్తాను. కానీ దీన్ని చెడగొడితే మిమ్మల్ని జైలులో పెట్టిస్తాను" అన్నాడు.

సైమన్ మిఖాయేలు వైపు చూశాడు. కాని మిఖాయేలు ఆ ధనవంతుని ప్రక్కన మూలలో ఎవరినో చూస్తున్నట్లుగా కనిపించాడు. సైమన్ ఆశ్చర్యపోయాడు. మిఖాయేలును చాలాసేపు చూశాడు. ఇప్పుడు మిఖాయేలు ముఖం విప్పారింది. సన్నగా నవ్వి తలతిప్పి సైమన్ వైపు చూశాడు. "తీసుకోండి" అన్నాడు. సైమన్ ఆ తోలు తీసుకొని "రెండు రోజులు ఆగిరండి, మీ బూట్లు తయారవుతాయి" అన్నాడు.

ఆ ధనవంతుడు పెద్దపెద్దగా మాట్లాడుతూ రథం ఎక్కి వెళ్ళిపోయాడు. గంట తర్వాత సైమన్ షాపులోనికి వస్తే మిఖాయేలు ఆ తోలుతో బూట్లు కుట్టకుండా చక్కని చెప్పులు కుడుతున్నాడు. సైమన్ గుండె పగిలిపోయింది. ఇన్ని సంవత్సరాలలో ఎన్నడు పొరపాటుచెయ్యని మిఖాయేలు ఈ రోజు ఇలా చేశాడేంటి? అనుకొంటుంటే దూరంలో గుఱ్ఱం మీద ఓ భటుడు సైమన్ ఇంటి వైపుకు వస్తున్నాడు. సైమన్ బయటకు వచ్చేలోపల ఆ రౌతు క్రిందకి దిగి "ఇందాక బూట్లు కుట్టమని తోలు ఇచ్చిన నా యజమాని, ఇంటికి చేరకుండానే చనిపోయాడు. ఇప్పుడు బూట్లుతో పనిలేదు కనుక సమాధికి చెప్పులు కుట్టండి" అని చెబుతుంటే మిఖాయేలు చెప్పుల జత పొట్లాం కట్టి అతనికందించాడు.

మరొక సంవత్సరం గడచిపోయింది. మిఖాయేలు ఇంటికి వచ్చి ఆరు సంవత్సరాలైనది. అతను ఎక్కడికి బయటకు వెళ్ళడు. ఎవరితోను సరదాగా ఒక్కమాట కూడా మాట్లాడడు. 'నీవెక్కడి నుండి వచ్చావు?' అని సైమన్ గాని, అతని భార్యగాని మిఖాయేలును ఎన్నడు అడుగలేదు.

# క్రైస్తవులు భయపడతగునా?

ఆదికాండము మొదలు ప్రకటన గ్రంథము వరకు అరవైమూడు సార్లు మనం భయపడకూడదని ఆజ్ఞాపించ బడినాము. దేవుని ప్రజలలో భయపడటము అనేది ఒక సమస్యకాకపోతే మన తండ్రియైన దేవుడు మనలను భయపడవద్దని దిగులుపడవద్దని బైబిలు ద్వారా చెప్పడు. తమ తండ్రిని గురించి భయపడుతుంటారు. నమ్మిక యుంచటమే భయపడకుండుటకు మూలమని భయపడ వద్దని చెప్పిన తన మాట మీద నిలబడి ఉంటాడు అని నమ్మాలి. సాతానుడు మన ప్రార్ధనలకు జవాబులు పొందే విషయంలో జోక్యం చేసుకొంటుంటాడు కాని క్రైస్తవ జీవితంలో నమ్మిక అనుదానికి అంత ప్రాముఖ్యత ఉన్నది.

మనం అవతలి ఒడ్డుకు వెళ్దాము అని మార్కు 4:35లో యేసు చెప్పియున్నాడు. యేసుప్రభువు ఏదైనా చెప్పాడంటే అవి సర్వశక్తిమంతుడైన దేవుని శక్తివలన బలముపొంది వచ్చినవి అన్నమాట.

బైబిలు అంతా యేసుప్రభువు మాటలతో నిండి యున్నది. దేవుని మాట ఏదైనను నిరర్ధకము కానేరదు. ఖచ్చితంగా నెరవేరుతుంది. దేవుని వాక్కు బయలుదేరినపుడు ప్రతిది నెరవేర్చబడుటకు శక్తితో వస్తుంది. నెరవేర్చబడుటకు శక్తిలేని దేవుని వాక్కు ఏదీలేదు అని చెప్పవచ్చును.

ఆయన మనకిచ్చిన వాగ్దానాల ద్వారా మనలను ఏమి చెయ్యమన్నాడో అది దేవునికి తెలుసు. కనుక దేవుడ్ని మన కోసం ఇది – అది చెయ్యమని అడగడం అనవసరము. ఏమి చెయ్యాలో ముందుగానే ఆయన మనకు చెప్పి యున్నాడు – ఆయన చెప్పిన మాట – దేవుని దగ్గరనుండి అది బయలుదేరి, ఆయన మనకు చెప్పిన పని మనం చెయ్యాలని ఆయన ఉద్ధేశం అయింది. ఎందుకంటే ఆయన ఆజ్ఞతోటే దానిని చేయగల శక్తి కూడ మనకొరకు విడుదల అవుతుంది. ఆయన మాట్లాడినప్పుడు ఆ మాట నెరవేరుటకు అవసరమైన సదుపాయములు విడుదల అవుతున్నవి. మనం అవతలి శిష్యులతో అద్దరికి వెళ్దామని చెప్పినప్పుడు వారు సగము దూరము వెళ్ళి మునిగిపొమ్మని అర్ధం కాదు. ఆయన ఆ మాట చెప్పినప్పుడు అందుకు తగిన వసతులను కల్పించబడినవని అర్ధం. ఎందుకంటే దేవుని కుమారుని మాట అబద్ధము కాదు. నిరర్ధకము కాదు.

యేసు చేసిన అనేక అద్భుతకార్యములు స్వస్థతలు కన్నులారా చూచిన శిష్యులు ఆయన మాటలలోని బలమును – ఆయన చెప్పిన మాటలలోని యదార్ధతను గ్రహించి విశ్వసించియున్నారు. యేసుప్రభువే మెస్సయ్య అని ఆయన మాటలలో శక్తి ఉన్నదని శిష్యయులు గ్రహించారు. మనుష్యులు పలికినట్లుగా ఆయన వ్యర్ధమైన మాటలు ఎన్నడు పలుకడని వారికి తెలుసు. ఆయన విశ్వాసుల మాటలు ఆత్మీయమై ఉన్నవి. అవి పలుకబడి నప్పుడు పరిస్థితులను మార్చగలవు. కనుక మాటలాడే ముందు జాగ్రత్తగా ఉండుడి. ఎందుకనగా అవి బయలు వెడలిన తర్వాత చెడుకాని, మంచిగాని జరుగును. నీవు చెడు పొరపాటున మాట్లాడినా చెడు జరుగుతుంది.

జీవితములో అనేక సవాళ్ళను మనం ఎదుర్కొనే టప్పుడు నీ పనులు దేవునివి కావు అని అనుకోవద్దు. ఈ జీవితములో ప్రతి ఒక్కరు ఎన్నో రకములైన సవాళ్ళను అనేక సందర్భాలలోను ఎదుర్కొంటుంటారు. ఎందుకంటే సాతానుడు ఇంకా 'బెయిలు' మీదనే ఉన్నాడు. సాతాను అతని అనుచరులు గొలుసులతో బంధించబడేంత వరకు లోక ప్రజలపైబడి ముట్టడిస్తూనే ఉంటాడు. వారికి నిర్దేశించ బడిన ప్రదేశములో తన పెత్తనం చూపిస్తూ ఉంటాడు.

దేవుని వలన అపవిత్రాత్మలను వెళ్ళగొట్టి అన్ని రకముల వ్యాధులను ప్రార్ధనతో స్వస్థత కలిగించుటకు (మత్తయి 10:1) క్రైస్తవులకు అధికారమిచ్చినప్పటికి శత్రువు మనల్ని ఆ పని చెయ్యనివ్వడు. కాబట్టి మనం ఎల్లప్పుడు మెళకువ కలిగి ఆత్మీయ యుద్ధమునకు సంసిద్ధులమై యుండవలెను.

దేవుని రాజ్యాన్ని మనం విస్తరింపజేయ మొదలుపెడితే

మనకు అడ్డంకులొస్తాయి. ఒక వేళ నీవు వెనుకకు తగ్గవలసి వచ్చినా – నీవు దేవుని కార్యము చెయ్యటం లేదని అర్థం కాదు. దేవుని పనికి సాతానుడు అడ్డంకులు కలిగించ గలదేమో కాని పనిని ఆపలేడు. ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులుగల ఎటువంటి ఖడ్గము కంటెను వాడిగలది. హెబ్రీ 4:12

శిష్యులు అద్దరికి వెళ్ళవలసినదని యేసు ప్రణాళిక. అలాంటప్పుడు గలలియ సముద్రము మీద తుఫాను లేచినపుడు యేసుప్రభువు శిష్యులను ఆపలేదు. దేవుడు చెప్పినట్లు వారు చేస్తున్నారు కనుక యేసు పడవ వెనుక భాగములో పండుకొని హాయిగా నిద్రపోతున్నాడు. ఎంత గొప్ప విశ్వాసము! ఆ తుఫాను దెబ్బకు పడవ తెగ ఊగిపో తుంది. ఎంత విసురుగా పడవ అటు ఇటు కదులుతుంది. యేసు నిద్రపోతున్నాడు. ఆయన అవతల ఒడ్డుకు వెళ్దామని సెలవిచ్చాడు – అవతలి ఒడ్డుననే నిద్రలేవాలనుకున్నాడు.

యేసుకు అనుమానము లేదు, భయము లేదు. కనుకనే హాయిగా నిద్రపోతున్నాడు. దేవుడు చెప్పిన పని తను చేస్తున్నాడు. కనుక ఆయన భయపడలేదు. ఇదే యేసు విశ్వాసముతో మనకు చూపిస్తున్న మాదిరి.

యేసు విశ్వాసముతో అలా ఎందుకు నిద్రపోయాడంటే ఆయన భయపడలేదు. దేవుడు చేయమని చెప్పిన పని చెయ్యమని యేసు వారికి ఆజ్ఞాపించాడు. నేను ఇప్పుడు మీకు ఓ సలహా ఇస్తాను – ఎప్పుడైనా ఏ విషయమైన భయపడి ఉంటే ఆ స్థితిలో నిద్రకు పోవద్దు. అలా వెళితే సాతాను మనల్ని ఇంకా భయపెట్టి అవిశ్రాంతిగా మనల్ని చెయ్యటానికి మనమే సాతానుకు దారి ఇస్తున్నాము.

దేవుని స్తుతిస్తూ ప్రార్థించండి. ఏమి జరుగుతుందో అనే ఆలోచనను ప్రక్కన పెట్టండి. దేవుడు మనకిచ్చిన వాగ్దా నాలను గురించి – ఇంతకుముందు ఆయన మన యెడల జరిగించిన కార్యములను గురించి ఆలోచించండి. మీ కండ్లు యేసు వైపు నుండి మళ్ళించకండి. అంటే దేవుని వాక్యాల మీద మన గురి ఉండాలన్నమాట. మనకు ఆయన చేసిన వాగ్దానాలను గురించి ఆలోచించండి. అలా చేస్తే దేవుడు మనలోనికి వచ్చి మన తరపున పనిచేస్తాడు. గలతి 2:20.

దేవుని ప్రశ్నించటము – భయము కలుగజేస్తుంది. యేసు నిద్రిస్తుంటే వారు వచ్చి ఆయనను లేపారు. నీకు చింత లేదా? అని వారు యేసును అడిగారు. దేవుని ప్రేమను శంకించేవిధంగా సాతాను మనల్ని ఆలోచింప చేస్తాడు. ఎందుకంటే సమస్తము ప్రేమతో ముడిపడి యున్నది. ఈ విషయంలో నీ విశ్వాసము కార్యసిద్ధి కలుగ చేస్తుంది. దేవుడు నిన్నెంత ప్రేమిస్తున్నాడో అది తెలుసుకోవ టానికి నీ నీతి బయలుపర్చబడుతున్నది. నీవు నీ జీవితాన్ని నడిపే విషయంలో ఎలా నడుస్తున్నావో, తండ్రిగా ఆయన నిన్నెంత ప్రేమిస్తున్నాడో తెలియజేసే వాక్యాలను మాటి మాటికి రోజంతా మననము చేసుకోవాలి. అటువంటివి నాకేమి తెలియదు అని నీవనవచ్చును. అలా అయితే వాటిని గ్రంథములో వెదకు. అవి నీ హృదయములో స్థిరంగా నిలిచేవరకు పెద్దగా అరచి చదువు. నాకంత సమయము లేదని నీవనవద్దు. పెందలకాడ నిద్రలెగువు. దేవుని కోసం, ఆయన వాక్యము కోసం సమయము వెచ్చించు. మన తండ్రి మనకు చేసిన వాగ్దానములను నమ్ము. ఎందుకంటే ఆయన సమస్తము ఎరిగియున్నాడు. నీ తరపున పని చేయటానికి నిన్ను కాపాడటానికి ఆయనకు తెలుసు. అయితే ఆయన ఆత్మీయ కట్టడలతో పని చేస్తాడు.

అంతేకాక ఒక మనిషి ఏమి పలుకుతాడో ఆధ్యాత్మిక జీవితములో అనుభవములోనికి వస్తుంది. ఒకవేళ మంచికి కాని చెడుకు గాని అయియుండవచ్చును. జీవమరణములు నాలుక వశము (సామె 18:21). దేవుడు నన్ను ప్రేమిస్తున్నాడు అని మాట ఖరారు చెయ్యి. ఆ సంగతి నాకెలా తెలుస్తుంది. యేసు ఈవిధముగా చెప్పాడు – శిలువ మరణానికి ముందు తన ఆఖరి ప్రార్థనలో ఆ విషయం యేసు చెప్పాడు. నాయందు నీవును ఉండుట వలన వారు సంపూర్ణులుగా చేయబడి ఏకముగా ఉన్నందున నీవు నన్ను పంపితివనియు నీవు నన్ను ప్రేమించినట్లే – వారిని కూడ ప్రేమించమనియు (యోహాను 18:21)

యేసు తన ఆఖరు ప్రార్థనలో చెప్పినట్లుగా ఇంతకంటే గొప్ప ప్రేమ ఉండదు. తన కుమారుడైన యేసును ప్రేమించినట్లే – తండ్రి మనలో ప్రతి ఒక్కరిని యేసు వలె

ప్రేమిస్తున్నాడు. ఇది నమ్మటానికి చాలా కష్టము. కాని అది నిజం. మనం దీన్ని విశ్వసిస్తున్నాము. ఈ వాక్యాలను నీ హృదయములో నిలచిపోయేటంత వరకు మననం చేస్తే దేవుడు నిన్ను ప్రేమించి, ఆదరించి కాపాడుచున్నాడు అనే నిజాన్ని అనుమానించవు. అయితే అంతటితో ఆగిపోకు. దేవుని నువ్వు ఎంత ప్రేమిస్తున్నావో సాతాను వినేటంత పెద్దగా ఈ మాట చెప్పు. అప్పుడు సైతానునికి మతి భ్రమణ కలుగును. దేవుని యెడల మనము ఎంత మక్కువ కలిగియున్నామో మనం బయలుపరచాలని ప్రభువు కోరుకుంటున్నాడు. ఈ విషయం మనం ఎంత ప్రకటిస్తామో ఇది వ్యక్తిగత ఆరాధన. దీనిని ప్రతిరోజు మననం చెయ్యాలి. అది ప్రభువు తప్పితే మరెవ్వరు చూడరు. అయితే దురాత్మలు శుద్ధాత్మలు రెండు చూస్తారనుకోండి. నీవు ప్రేమ గురించి మాట్లడినపుడు దేవుని దూతలు నీ తరపున పని చెయ్యటానికి ఉత్తేజులవుతారు.

మనం దేవుని ఇదెందుకు ఇలా జరిగిందని దేవుని ప్రశ్నించటమంటే మనం భయపడే ఆలోచనలలోనికి సాతాను తీసుకొనిపోవటానికి వీలు కలిగిస్తున్నామన్నమాట. అందువలన మన చుట్టుప్రక్కల ఎవరున్నా సరే పెద్దగా దేవుని స్తుతించాలి. అందుకనే మనకు కష్టతరమైన సమస్యలలోను మనం అపజయము పొందినపుడును మంచి దూతలు దేవుని వాక్యమును నీ విషయంలో నిరూపించటానికి నీలో ప్రవేశించి నీవు పడిపోకుండా కాపాడుతారు.

* * *

“కాబట్టి యేసు లేచి గాలిని గద్దించాడు. తర్వాత అంతా నిశ్శబ్ధమై నిమ్మళమైనది. అక్కడ ఉన్న సమస్యను గురించి యేసు మొదట మాట్లాడారు. సమస్యలన్ని సాతాను వలననే ప్రవేశించబడతాయి. కాబట్టి యేసు మొదట శిష్యులు చేయవలసిన పనిని చెయ్యమన్నాడు. సమస్యను ప్రేరేపించిన కారణంతో ముందు మాట్లాడాడు. గాలి సముద్రాన్ని రేపింది. కాబట్టి మొదట గాలిని గద్దించాడు. తర్వాత ఎగిసి పడుచున్న అలలను గద్దించాడు. నీవు ఎప్పుడు సీరియస్‌గా ఉన్నావో, ఎప్పుడు జాగ్రత్తగా ఉన్నావో హింసించే సాతానునికి తెలుసు. నువ్వేమి పెద్దగా అరవ నవసరంలేదు. అయితే ధృడముగా మాట్లాడాలి.

ఇప్పుడున్న సమస్యను గురించి యేసు తండ్రిని ప్రార్థించలేదు. ఆ తుఫాను విషయములో తాను పరిస్థితిని సరిచెయ్యగలడని అధికారముతో గద్దించాడు. ప్రభువుకు ఉన్న అధికారాలు సాతానుకు తెలుసు. కాబట్టి పరిస్థితికి లోబడి వెళ్ళిపోయాడు. మనం నంగగా మాట్లాడకూడదు. కాబట్టి నీ ఆత్మతో దేవుని వాక్యముతో కొంతకాలం బలపరచుకొని శక్తి పొంది సాతానుని గద్దించి వెడలగొట్టే శక్తి పొందియుండాలి.

తుఫానును గద్దించిన తర్వాత యేసు శిష్యులను గద్దించాడు. మీరెందుకు భయపడుచున్నారు. మీరింకను నమ్మికలేకయున్నారా? ఆయన అల్పవిశ్వాసులారా! అనలేదు. కాని అసలు విశ్వాసమే లేనివారు అని అన్నారు. ఈ తుఫాను విషయములో నన్ను నిద్రలేపటానికి ఎందుకింత ఆలస్యం చేశారు? అని వారిని అడుగలేదు. తమ గురువు ఉండగా ఆయన బోధల ప్రకారం మీరు చేస్తున్నారుగా! మరి ఎందుకు భయపడ్డారని వారినడిగాడు. ఏ మాత్రము విశ్వాసము లేకుండా వారెందుకు భయపడ్డారో తెలుసుకోవాలనుకున్నాడు. అలా శిష్యులను గద్దించటములో యేసు సరిగా ప్రవర్తించలేదా? నేనలా అనుకోవటం లేదు. మా యజమాని అద్దరికి వెళ్దామని అన్నాడు కాబట్టి తుఫాను నువ్వు మాకు అడ్డంలేే అని అనుండాల్సింది.

బైబిలు గ్రంధమంతయు భయపడవద్దని దేవుడు మనకిచ్చిన ఆజ్ఞలైయున్నవని జ్ఞాపకము ఉంచుకోవలసినది. ఈ భయమును జయించుటకు ఒకే మార్గము ఏమంటే దేవుడు చెప్పిన విషయం తెలుసుకోవలసినది. కనుక ప్రతిదినము దేవుని వాక్యాన్ని ధ్యానించి మనకున్న సమస్యను గురించి ప్రభువుతో మాట్లాడాలి. దేవుని యందలి విశ్వాసాన్ని పెంచుకుంటూ ప్రతిరోజు కొంత సమయం దేవుని వాక్యాన్ని ధ్యానం చేస్తూ ఉండి దేవుని యందు విశ్వాసము పెంచుకోవాలి. అంతకంటే వేరే దారిలేదు.

వారికి ఎందువలన విశ్వాసము లేకుండినది? జనసమూహమునకు నిత్యం బోధిస్తున్న విషయాలను

వీరెందుకు జీవితంలో అనుసరించటం లేదు అని అడిగాడన్నమాట. ఆయన చేస్తున్న కార్యముల మధ్యలో శిష్యులున్నారు. కాని ప్రతి నిత్యము వారి జీవితములో ఎదుర్కొనే సమస్యలతో లేక పరిస్థితులతో దేవుని రాజ్యమును అనుసంధించాలని, వారేమి అనుకోవటంలేదు. యేసు నిత్యం మాట్లాడుతున్న మాటలను తమ హృదయంలోనికి తెచ్చుకోవటానికి వేరే ప్రయత్నము చెయ్యటంలేదు.

తను ఇప్పుడు సముద్రపుగాలి, నీరు విషయం మాట్లాడినట్లే తన శిష్యులు కూడా చేసియుండవలసినదని తన శిష్యులకు బోధిస్తున్నాడు. వారందరు ఆయన విశ్వాసము ద్వారా చేస్తున్న పనులు చూస్తున్నారు కాని వారి విశ్వాసాన్ని పరీక్షించుకోవాలన్న తలంపు కూడా వారికి లేదు. దేవుడు ఏదో ఒక క్రియ చెయ్యాలని మోషే ఎదురు చూస్తుంటే దేవుడు మోషేని కోప్పడ్డాడు. మోషే తన చేతిలో కర్రను పైకెత్తి సముద్రము రెండుగా విడిపొమ్మని చెప్పాలని దేవుడు యోచిస్తున్నాడు. ఆ పని మోషే మాత్రమే చెయ్యాలి. దేవుని కర్రలో ఆయన శక్తి ఇమిడ్చి మోషేకి కర్రను ఇచ్చాడు. దానిని మోషే ఉపయోగించ వలసి యుండెను. దేవుడు మనకు ఇచ్చిన దానిని విశ్వాసముతో ఉపయోగించవలెను. పాతనిబంధన ద్వారా శిష్యులు దేవుడు తన బిడ్డలు భయములేకుండా విశ్వాసముతో కార్యసాధకులైయుండాలని కోరుకుంటున్నాడు.

దైవుని సైన్యాన్ని తిరస్కరించి సున్నతిలేని ఫిలిష్తీయ రాక్షసునితో తాను అతని తలనే కాక మిగిలిన రాక్షసుల తలలన్నిటిని తీసేస్తానని చెప్పాడు దావీదు – యేసు శిష్యులు భయపడకుండా ఉండటానికి ఋజువులు చాలా ఉన్నవి. ఒకటి – దేవునికుమారుడు వారి దోనెలో ఉన్నాడు. రెండవది పాతనిబంధనలో విశ్వాస అనుభవాలన్ని వారికి తెలుసు. అదీకాక రోజు యేసు వారికి క్రియారూపముగా విశ్వాసము విషయం చూపిస్తున్నాడు. అటువంటప్పుడు శిష్యులను మీ విశ్వాసమెక్కడ? అని అడగటంలో అర్థం ఉన్నది. వారు భయపడటానికి కారణం లేదు.

ఇక మన విషయం ఏమిటి? పర్వతాలతో మాట్లాడేశక్తి ప్రభువు మనకిచ్చియున్నాడా? సంపూర్తిగా ఇచ్చాడు. ఆత్మయైన దేవునిక మించిన శక్తి ఎక్కడాలేదు. ప్రతి విశ్వాసి ఆ దేవుని యొక్క ఆత్మీయ శక్తి కలిగివున్నాడు. అదే అతని నిత్యజీవమునకు తార్కాణము. అంటే దాని అర్థమేమంటే – యేసుప్రభువులోనికి మనం బాప్తీస్మము తీసుకొనుట మాత్రవే కాక పరిశుద్ధాత్మ దేవుడు మనలో నివశించియున్నాడు. మనము దురాత్మలను ఎదురైనప్పుడు వాటిని గద్దించగలము, వెళ్ళగొట్టగలము.

నీవెంతకాలము నుండి క్రైస్తవుడవై యున్నావు? నీ అవసరములన్నియు ఎల్లవేళల ప్రభువు సమకూర్చుచున్నాడా? ఇకమీదట ఆయన అలాగ చెయ్యడేమోనని భయపడుచున్నావా? అలాగ భయపడుతుంటే యేసు యెదుట ఒప్పుకొని క్షమాపణ పొందండి. తప్పిదములో ఉండి ఉన్నదున్నట్టు లేకపోతే ఏదైనా పాపములో ఉండి ఉన్నావన్నమాట.

మనం పాపములో ఉన్నంతకాలం ఆయన మనకొరకు వేచివుంటాడు. మనం ఆ పాపము నుండి విముక్తి పొందాలని కోరుకుంటే – ఆయన సహాయం చేస్తాడు.

నీకు ప్రార్ధన జీవితము లేకుంటే విశ్వాసము పనిచేయదు. పశ్చాత్తాప పడి దేవుని ఆత్మతో కలసినడవటం పరలోకమునకు చేర్చు దారి – అదే నిజమైన శాశ్వతమైన దారి. మీ విశ్వాసము ఎక్కడ అని యేసు శిష్యులను అడిగాడు.

యేసు నడిపించిన మీటింగులన్నిటిలో శిష్యులు ఉన్నారు. ఒకరోజు తర్వాత మరొకరోజు ఆయన విశ్వాసము ద్వారా చేస్తున్న క్రియలను వారు చూస్తున్నారు. వారు ప్రతిరోజు 24/7 ఆయనతో ఉన్నారు. ఆయన క్రియలు ఎలా ఉన్నాయో చూస్తున్నారు. వారికున్న విశ్వాసాన్ని పరీక్షించుకోవాలన్న ఆలోచన కూడ వాళ్ళలో ఆయన చూడలేదు.

అయితే ఏమయింది? 4:41 వచనము ప్రకారం వారు మిక్కిలి భయపడ్డారు. వారు భయపడినందున వారి భయము పదంతలు అయింది. ఆయన గద్దింపుతో వారికి నెమ్మది కలిగింది.

(ఇంకావుంది)

# దేవుడు చేసిన అద్భుత సాక్ష్యం

ఐ.ఈ.ఆర్.ఎఫ్. సంస్థలో 2003 మార్చి 23 నుండి ఈ సంస్థలో ఈత ముక్కల పల్లెపాలెంలో చర్చిలో పాస్టర్‌గా దేవుని సేవ చేస్తున్నాను. మా పాప పేరు కారుణ్యా. మా పాపకు 2 సం॥ నుంచి కళ్ళు సరిగ్గా కనిపించట్లేదు. మసుగ్గా ఉన్నాయి అని చెబుతుండేది. మేము దానిని పట్టించు కోలేదు. 2013 సం॥ కొత్తపట్నంలో కస్తూరి భాయి హాస్టల్‌లో చేర్చాము. 9 తరగతి చదువుతుంది. అక్కడ టీచర్లు చదవటానికి మీ అమ్మాయికి సరిగా కళ్ళు కనిపించట్లేదు అని ఫోన్ చేసారు. ఆగష్టు నెల 5వ తేది మా పాప పుట్టిన రోజు ఆ రోజు ప్రార్థన పెట్టాలని హాస్టల్ నుంచి ఇంటికి తీసుకురావటానికి వెళ్లాము. టీచర్లు పాపకి సరిగ్గా కనిపించటంలేదు ఒకసారి హాస్పిటల్‌లో చూపించమని చెప్పారు. అదేరోజు ఒంగోలు, గవర్నమెంట్ రిమ్స్ హాస్పిటల్‌లో చూపించాము. శుక్లాలు ఉన్నాయి రెండు కళ్ళు ఆపరేషన్ చేయాలి అన్నారు. అప్పుడు మేము ఒంగోలులో ఉన్న మా మేనల్లుడు రాజు వాళ్ల ఇంటికి వెళ్లినాము. డాక్టర్ గారు కారుణ్యకి శుక్లాలున్నాయి ఆపరేషన్ చేయాలని చెప్పారని ఆ విషయాన్ని మా మేనల్లుడు రాజుతో చేప్పాము. అప్పుడు వేరే హాస్పిటల్‌లో చూపిద్దాము అక్కడ ఏం చెపుతారో చూద్దాం అన్నాడు. ఆరోజు సాయంత్రమే ఒంగోలులో లాయర్ పేటలో ఉన్న మాడరన్ 'ఐ' హాస్పిటల్‌లో చూపించాము. డాక్టర్‌గారు రెండు కళ్ళు స్కానింగ్ తీసి కన్ను బాగా దెబ్బ తినేసింది. కన్ను ఆకారం పోయింది. కన్ను మార్చాలి అని చెప్పారు. కాని మంచి పరికరాలు మా దగ్గర లేవు. నెల్లూరు మాడరన్ 'ఐ' హాస్పిటల్‌కి తీసుకెళ్తే అక్కడ అన్ని పరికరాలున్నాయి అక్కడికి వెళ్లమని చెప్పారు. మెరుగైన వైద్యం చెయించడానికి మా వద్ద ధనం కూడా లేదు. మేము చాలా భాధతో దేవుని దగ్గర ప్రార్థన చేసాము. మేము చాలా కృంగి పోయాము. 10 రోజులు తర్వాత నెల్లూరుకి వెళ్లటానికి డబ్బులు సిద్ధపరుచుకోని వెళ్లాము డాక్టర్ జ్యోతి మేడం దగ్గర చూపించటం జరిగింది. అక్కడ కన్ను స్కాన్ తీసినప్పుడు కుడికన్ను పూర్తిగా పాడైపోయింది. లొట్ట పడుతుంది అని చెప్పారు. త్వరగా నల్లగుడ్డు మార్చాలన్నారు. ఎడమ కన్ను కూడా 90% పాడైపోయింది. అది కొంచెం మాత్రమే ఉంది. ఆ కన్ను ఆకారం మారిపోకుండా ఉండటానికి లేజర్ ఆపరేషన్ చేయాలన్నారు. అందుకోసం 16,000 వేలు కావాలని అడిగారు. చేపించాము కాని చూపు మాత్రం దీని వల్ల రాదని చెప్పారు. కాని ఆకారం మాత్రం మారకుండా ఉండటానికే ఇది చేసాం అని చెప్పారు. కంటిలో లెన్స్ వేయటానికి కూడా వీలుకాలేదు. అయినా ప్రస్తుతానికి పెడతున్నాం అని చెప్పి 14,000 వేలు తీసుకొని లెన్స్ ఇచ్చారు. అవి కూడా నెల తరువాత ఇచ్చారు. కాని అవి సరిగ్గా కంటికి సరిపోలేదు. మేము చాలా కృంగి పోయాము. చాలా భయమేసింది. అప్పుడు ఏమీ చేయాలో దిక్కు దోచలేదు. డాక్టరు గారు రెండు కళ్ళు కొనాలంటే 4 లక్షల ఖర్చు అవుతుందన్నారు. ఆరోగ్య శ్రీ అయితే దొరికితేనే చేస్తాం లేటవుతుంది అన్నారు. చిన్న వయసు కాబట్టి ఎలాగోలా చేయకూడదు. మంచి కళ్ళు పెట్టాలన్నారు. 2014 సం॥ మే నెల లోపల దొరికితే చూస్తాం అన్నారు. మేము చాలా భాధతో ఏడ్చుకుంటూ ప్రార్థన చేసుకున్నాము. ఉపవాసం ఉండి ప్రార్థన చేస్తే దేవుడు స్వస్థపరుస్తాడని నమ్మి ప్రార్థన చేయాలనుకున్నాం. పుట్టు గుడ్డి వారికి కళ్ళు ఇచ్చిన దేవుడు మా పాపకు కూడా దేవుడు కళ్ళు ఇస్తాడని నమ్మి 7 బుధవారాలు ప్రార్థన మొదలుపెట్టాం. మా సంఘమంతా ప్రార్థిస్తుంది. ఒంగోలు ఐ.ఈ.ఆర్.ఎఫ్.

సంఘము కూడా ప్రార్ధన చేస్తున్నారు. నేను నా కుటుంబం మాతో కలిసి ఒంగోలు నుండి వచ్చిన కొంతమంది స్త్రీలు అరుణమ్మగారు, శారా గ్రేస్‌గారు మా అక్కగారైన ఎస్. విజయమ్మ గారు మాతో కలిసి ప్రార్ధన చేయటానికి ఈతముక్కలకు వచ్చేవారు. ఉదయం 11 గంటలనుండి సాయంత్రం 4 గం॥ వరకు బలంగా ప్రార్ధన చేసేవారము. మా పాప కూడా అదే రీతిలో మాకు తెలియకుండా అదే రోజుల్లో హాస్టల్‌లో 5 రోజులు ఉపవాసం ఉండి ప్రార్ధన చేసుకునేది. అది మాకు తెలియదు. వారు కూడా అన్నం తినకుండా ప్రార్ధనలో ఉండటం మన పాపకి ఏమైనా అవుతుందని భయపడినారు. కాని పాప ఆరోగ్యంగానే ఉండి 5 రోజులు ప్రార్ధన బలంగా చేసుకుంది. హాస్టల్‌లో పిల్లలు కూడా ప్రార్ధన చేసారని చెప్పింది. యేసయ్యా కారుణ్యకి కళ్ళు ఇవ్వాలని పిల్లలు ప్రార్ధన చేశారు. మేము మా ఇంటి దగ్గర ప్రార్ధన చేసాము. చాలా మంది సేవకులు వారి వారి సంఘాలలో మా పాప కొరకు ప్రార్ధన చేశారు. మా బంధువులు కూడా వారి వారి సొంత ప్రార్ధనలో చేసి ఉన్నారు. 5వ బుధవారం మా పాప ఫోన్ చేసింది. డాడీ నాకు కళ్ళు కనిపిస్తున్నాయి. నేను స్పష్టంగా చూడగలుగుతున్నాను. చదువగలుగుతున్నాను. మేము అందరము ఆరోజు ప్రార్ధనలో ఇంటిదగ్గర ఉన్నాము. ఆ మాట మాకు ఆశ్చర్యాన్ని కలిగించింది. సంతోషించి అందరము పెద్దగా అరుస్తూ దేవునికి వందనాలు చెల్లించాము. బుధవారం పాపని హాస్టల్ నుండి తీసుకొని వచ్చి మాతో కలిసి ప్రార్ధించుటకు తీసుకొని వచ్చాం. బైబిల్ చదివించినపుడు చక్కగా చదివింది దేవుడు మా మొర విని మా దుఃఖమును మా భాదను తీసివేసి మాకు సంతోషాన్ని కలుగజేసాడు. మేము 7 వారాలు అనుకున్నట్టుగా ప్రార్ధన కొనసాగించాము. మా పాప ఆరోగ్యంగా చక్కగా చూస్తూ ఉన్నందుకు అద్భుతాలు చేసే దేవునికి, ఆశ్చర్యకార్యాలు చేసే దేవునికి నేను నమ్మిన నా దేవునికి వందనాలు.

దేవునికి యుగయుగములు మహిమ. ఆపరేషన్ లేకుండానే కళ్ళు మార్పు చేయకుండానే స్వస్థపరిచాడు. మేము కూడా వేరే కన్నులు వేయకూడదు. ఈ కన్నులనే ముట్టి స్వస్థపరచాలని ప్రార్ధన చేసాం. పుట్టి గ్రుడ్డి వారికి వేరే కళ్ళు పెట్టకుండానే ముట్టి స్వస్థపరచిన దేవుడు నా బిడ్డకు అలా చేస్తాడని నమ్మాను. మీరు కూడా దేవునిని నమ్మిన యెడల మీరు దేవుని కార్యాలు చూస్తారు. నమ్ము వానికి సమస్తమును సాధ్యం చేయగల దేవుడు మన దేవుడు.

దేవునికి మహిమ కలుగును గాక!

ఇట్లు

**సిహెచ్. దేవదాసు**
ఐ.ఈ.ఆర్.ఎఫ్. పాస్టర్
ఈతముక్కల పల్లెపాళెం
కొత్తపట్నం మండలం
ప్రకాశం జిల్లా



పాఠకులకు, చందాదారులకు, ప్రకటనకర్తలకు, శ్రేయోభిలాషులకు

# క్రీస్తు పునరుత్థాన పండుగ శుభాకాంక్షలు

– ఎడిటర్ మరియు సిబ్బంది

# "ద డే ఆఫ్ రిడమ్షన్"

## (గుడ్‌ఫ్రైడే కాదు)

యేసు క్రీస్తు జనన మరణ పునరుత్థానములు అనాది నుండి వివాదాంశములుగానే వున్నాయి. ఎందుకంటే ఈ పండుగల ఆవతరణ యేసుక్రీస్తు మరణించి పునరుత్థానుడై పరమునకు ఎత్తబడిన తరువాత 300 సంవత్సరములకు గాని ఈ ఆచరణ జరుగలేదు. నీరో చక్రవర్తి కాలంలో క్రైస్తవులు బహిరంగంగా బోధలు చేసుకొనుటకు గాని ప్రార్థనలు చేసుకొనుటకు గాని ఆవకాశం ఇవ్వబడలేదు. కాన్‌స్టాంట్ అనే రాజు ప్రభువును నమ్మిన తరువాత ఈ పండుగలను ప్రవేశ పెట్టాడు. అయితే అప్పటికి ఎవరు కూడా యేసుక్రీస్తు పుట్టుక మరణములు సరిగ్గా రికార్డు చేయకపోవడంవల్ల పేరుగాంచిన అన్యజనుల పండుగలనే ఈ చక్రవర్తి క్రైస్తవుల పండుగలుగా అనగా క్రిస్టమస్ ఈస్టర్ పండుగలుగా మార్చి అచరించమని ఆదేశించాడు దానినే క్రైస్తవులు ఇప్పటి వరకు ఆచరిస్తున్నారు. ఇందులో గుడ్‌ఫ్రైడే ఒకటి, ఇది యేసు క్రీస్తు మరణించిన రోజుగా ప్రకటించారు.

అయితే యేసుక్రీస్తు సిలువ వేయబడినది శుక్రవారం కానేకాదు, నేను యోనావలె మూడు రాత్రింబవళ్లు భూగర్భంలో ఉంటానని చెప్పారు (మత్త 12:40). ఆయన మాట తప్పడు. (లూకా 21:33). శుక్రవారం యేసుక్రీస్తు మరణించిన రోజుగా ప్రకటించడానికి ఒకే ఒక కారణం ఏమంటే యేసు ప్రభువు చనిపోయినది సిద్ధపరచు దినము విశ్రాంతి దినము ఆరంభము కావచ్చెనని వ్రాయబడినది. యూదులకు సాయంకాలముతో రోజు మొదలవుతుంది. మరుసటి రోజు సాయంత్రము వరకు ఒకరోజు. విశ్రాంతి దినమునకు ముందు రోజు సిద్ధపరచు దినము అని పేరు. ఎందుకంటే విశ్రాంతి దినమున యూదులు ఏ పని చేయరు. అందువలన విశ్రాంతి దినమునకు ముందు రోజునే విశ్రాంతి దినమునకు కావలసినవన్ని సిద్ధపరుస్తారు. అందువలన దానికి సిద్ధపరచు దినము అని పేరు. యూదులకు శనివారం సబ్బాతు దినము (విశ్రాంతి దినం) కనుక ప్రతి శుక్రవారం సిద్ధపరచు దినము. (లూకా 23:54) "ఆ దినము సిద్ధపరచు దినము విశ్రాంతి దినారంభము కావచ్చునని" వ్రాయబడివున్నందున్న యూదుల విశ్రాంతి దినము శనివారమే కదా. సిద్ధపరచు శుక్రవారము కాదా. సిద్ధపరచు దినము యేసు క్రీస్తు చనిపోయినాడు. అనగా శుక్రవారం యేసు క్రీస్తు చనిపోయాడని ప్రకటన చేసి దానికి గుడ్‌ఫ్రైడే అని నామకరణం చేసి పండుగ ఆచరించడం మొదలు పెట్టారు. అయితే ఇక్కడ ఒక పెద్ద పొరపాటు జరిగి పోయింది. యేసు ప్రభువు అందరి యెదుట (మత్త 12:40) "యోనా తిమింగలం కడుపులో మూడు రాత్రింబగళ్లు ఎలాగ ఉండెనో ఆలాగుననే మనుష్య కుమారుడు మూడు రాత్రింబగళ్ళు భూగర్భంలో ఉండును అని చెప్పారు. ఆకాశము భూమి గతించునుగాని యేసు మాటలు గతించవు (లూకా 21:33) కనుక యేసు మూడురాత్రుళ్లు మూడు పగళ్లు భూగర్భంలో వుండి నాలుగవ దినం అనగా ఆదివారము మొదలవగానే సమాధిని మరణాన్నీ జయించి లేచాడు. అందరు అనుకున్నట్టుగా ఆదివారము ఉదయాన యేసుప్రభువు లేవలేదు. శనివారము సాయంత్రంతో ఆదివారము మొదలవుతుంది కనుక ఆ సాయంత్రమే లేచాడు. అయితే కనపడినది మాత్రం ఆదివారము ఉదయాన స్త్రీలు మసక చీకటిలో సమాధి దగ్గరకు వెళ్లినప్పుడు ఖాళీ సమాధినే చూశారు. ఆయన అప్పటికే లేచి గలిలయకి వెళ్లినాడని దూతలు చెప్పారు. దూత వచ్చి రాతిని పొర్లించినప్పుడు సమాధిలో యేసు లేడు.

యేసు మూడురాత్రుళ్లు మూడు పగళ్లు సమాధిలో ఉన్నాడని అనటానికి ఋజువులు చూద్దాం. (1) మొదటి దినము విశ్రాంతి దినము (లేవి 23:24). యేసు పునరుత్థానుడైన రోజున ఎమ్మాయి మార్గంలో ఇద్దరు శిష్యులను కలిసినప్పుడు వారు యేసుక్రీస్తు శిలువ వేయబడిన సంగతులు మాట్లాడుతూ "ఈ సంగతులు జరిగి నేటికి మూడు దినములాయెను" అని సాక్ష్యమిచ్చారు. (2) పదియవ దినము విశ్రాంతి దినము (లేవి 23:32). ప్రధాన

యాజకులును పరిసయ్యులును యేసును శిలువ వేసిన తరువాత పిలాతు దగ్గరకు వచ్చి.. (3) (లేవి 23:37) లో "యెహోవా నియమించిన విశ్రాంతి దినములు కాక" అని వ్రాయబడియున్నది **విశ్రాంతి దినములు**. అయ్యా ఆవంచకుడు సజీవుడై వుండినప్పుడు మూడు దినములు అయిన తరువాత నేను లేచెదనని చెప్పినది మాకు జ్ఞాపకమున్నది. (మత్తయి 27:63) కనుక సమాధిని భద్రముచేయుటకు సెలవు ఇమ్మని పిలాతు దగ్గర ఆజ్ఞలు పొందారు. వీటన్నిటిని మించి యేసుప్రభువే యోనా మూడు రాత్రింబగళ్లు చేప కడుపులో ఎలాగు ఉండునో అలాగు మనుష్యకుమారుడు మూడు రాత్రింబగళ్లు భూగర్భంలో ఉండును అని పలికాడు (మత్తయి 12:40). కనుక యేసు ప్రభువు మూడు రాత్రుళ్లు మూడు పగళ్లు భూగర్భంలో ఉన్నాడు అనునది సత్యం. అయితే శుక్రవారం అని ఎందుకు ఆచరిస్తూ వస్తున్నారు? యేసుప్రభువు చనిపోయింది శుక్రవారం కాదని చాలామందికి తెలుసు అయినా ధైర్యంచేసి ఎవరు ఈ సత్యాన్ని ప్రకటించడానికి ముందుకు రాలేదు. సరే ఇప్పుడు కారణాలు గమనిద్దాం, పైన చెప్పిన విధంగా (1) మొదటి దినము విశ్రాంతి దినము (లేవి 23:24) ఆ దినము సిద్ధపరచు దినము విశ్రాంతి దిన ఆరంభం కావచ్చెను. (2) 10యవ దినము విశ్రాంతి దినము (లేవి 23:32). (లూకా 23:54) ఆజ్ఞ చొప్పున విశ్రాంతి దినాలు తీరికగా ఉండిరి. ఆ దినము సిద్ధపరచు దినము విశ్రాంతి దినము మరుసటి విశ్రాంతి దినము మహాదినము (యోహాను 19:31). ఇక్కడే మనుష్యులు పొరపాటుగా అర్థంచేసుకున్నారు. ఇశ్రాయేలీయులకు ఏడవ దినము వచ్చే విశ్రాంతి దినం కాక ఇంకా విశ్రాంతి, పరిశుద్ధ దినములున్నవి. అన్ని విశ్రాంతి దినాలకు ముందువచ్చే రోజుని సిద్ధపరచు దినము అని అంటారు.

మహా విశ్రాంతి దినము కూడా వున్నది లేవీయ కాండము 23వ అధ్యాయంలో విశ్రాంతి దినాలు గురించి వ్రాయబడినది. 26 నుంచి 32 వరకు చదివితే మహా విశ్రాంతి దినము సంగతి తెలుస్తుంది. ఇప్పుడు యేసు ప్రభువు చనిపోయినది ఈ మహా విశ్రాంతి దినమునకు ముందు రోజునే ఈ మహా విశ్రాంతి దినము యూదులు నిస్సాన్ మాసములో చేసుకొనే పొంగని రొట్టెల పండుగలో మొదటిరోజు ఈ 7 రోజులు మహా విశ్రాంతి దినము నిస్సాన్ మాసము 15వ రోజు వస్తుంది. అది ఏ రోజైనా కాని పదిహేనవరోజు వస్తుంది అందుకే యోహాను భక్తుడు 19:31లో ఆ విశ్రాంతి దినమును మహా విశ్రాంతి దినము అని వ్రాశారు. అంటే మామూలుగా వచ్చే విశ్రాంతి దినము కాదని అర్థము. (మత్తయి 27:63) మరునాడు అనగా సిద్ధపరచు దినమునకు మరుసటి దినమును అని వ్రాశాడు కానీ విశ్రాంతి దినము అని వ్రాయలేదు కనుక అది మామూలుగా వచ్చే శనివారము విశ్రాంతి దినము కాదని అర్థము (లూకా 23:56)వ వచనంలో ఆజ్ఞ చొప్పున విశ్రాంతి దినమున తీరికగా ఉండిరి శనివారం వచ్చే విశ్రాంతి దినము అయితే వారు దేవాలయంలోకి వెళ్లి ప్రార్ధనలో వుంటారు. వేరే విశ్రాంతి దినములైతే దేవాలయ మునకు ఖచ్చితంగా పోవలసిన అవసరత లేదు. ఏ పని చేయకూడదు అనేదే ముఖ్య కట్టబాటు కనుక దీనిని బట్టికూడా ఇది మామూలుగా వచ్చే విశ్రాంతి దినము కాదని ఋజువు అవుతుంది. కనుక వీటన్నిటిని బట్టి తేలిన సత్యం ఏమిటంటే అప్పటి మహా విశ్రాంతి దినము గురువారము నాడు వచ్చినది దానికి ముందురోజు బుధవారము సిద్ధపరచు దినము బుధవారము సాయంత్రం యేసు చనిపోయాడు. అసలు చనిపోయినది లెక్క కాదు ఎన్ని రోజులు భూగర్భములో ఉండినది లెక్కలోనికి తీసికోవాలి. బుధవారము సాయంత్రం మహా విశ్రాంతి దిన ఆరంభము బుధవారం సాయంత్రము యేసుని సమాధిలో వుంచారు.

**1) బుధవారము రాత్రి, గురువారము పగలు ఒకరోజు.**

**2) గురువారము రాత్రి, శుక్రవారము పగలు రెండవరోజు.**

**3) శుక్రవారము రాత్రి, శనివారము పగలు మూడవరోజు.**

శనివారము సాయంత్రంతోనే ఆదివారము మొదలవుతుంది కాబట్టి మూడు రాత్రింపగళ్లు అయిన తరువాత యేసు తన మాట ప్రకారం సమాధిలో ఉండదు అంటే శనివారము రాత్రే లేచాడన్నమాట అయితే ఇక్కడ ఒక ప్రశ్న వేస్తారు. శనివారం రాత్రి లేస్తే ఆ రాత్రంతా ఎక్కడున్నాడు శిష్యులకు

**...మిగతా 15వ పేజిలో**

# బాప్టిష్టు సంఘు క్లుప్త చరిత్ర

**("భారతదేశంలో క్రైస్తవ మిషనరీలు" పుస్తకము నుండి సేకరణ)**

బాప్తిస్మమిచ్చు యోహాను కాలము నుండి బాప్టిష్టులు ఉన్నారని నిన్నమొన్నటి వరకు బాప్టిష్టులు విశ్వసించారు. అయితే అది వాస్తవము కాదని 17వ శతాబ్దానికి చెందిన ఇంగ్లాండ్‌లో జీవించిన కాంగ్రిగేషనల్ భావము కలిగిన వారు బాప్టిష్టులు ప్రారంభీకులని చరిత్రలో చెప్పబడినది. క్రీస్తు శకము 1580 ప్రాంతములో రాబర్ట్ బ్రౌన్ అను ఇంగ్లాండు దేశస్థుడు కాంగ్రిగేషనల్ భావాలను బోధించినాడు. ఆయన ఆంగ్లికన్ సంఘము నుండి బయటకు వచ్చాడు. సంఘము అనేది ఒక బిషప్ లేక ప్రెస్బిటర్ పరిపాలన క్రింద ఉండేది కాదని సంఘము అంటే యేసుక్రీస్తును విశ్వసించిన కొందరు ఒక స్థలములో లేక విశ్వాసులు గుంపుగా కూడుకొని తమ సేవా కార్యక్రమాలను నిర్వహించగలిగేవారు సంఘము అని రాబర్ట్ బ్రౌన్ ప్రబోధించాడు. దీనిని గేదర్డు చర్చి అని చరిత్రలో పండితులు చెప్పారు. పరిశుద్ధాత్మ వలన సమకూర్చబడి దేవునితోను ఒకరు మరొకరితోను నిబంధన చేసికొనిన వారితో కూడినది సంఘం అని భావించిన సెపరేటిష్టుల నుండి బాప్టిస్టు సంఘము ఉద్భవించినది.

ఈ సపరేటిష్టులు కాంగ్రిగేషనల్ గుంపు నుండి వచ్చినవారు. కాంగ్రిగేషనల్ వారు సెపరేటిష్టులు మొదట ఆంగ్లికన్ సంఘానికి చెందిన వారని మనం తెలుసుకోవాలి. ఈ సపరేటిష్టులు రాను రాను కాల క్రమేపి, చిన్న పిల్లల బాప్తీస్మాన్ని నిరాకరించి విశ్వాసుల బాప్తిస్మాన్ని అంగీకరించి నారు. బాప్తిస్మమనే సంఘాచారానికి వీరు అధిక ప్రాధాన్యత ఇచ్చినారు. అందుకని వీరిని బాప్టిస్టులు అని పిలిచారు.

1609 సం॥లో హాలెండ్ దేశములో జాన్ స్మిత్, థామసే హెల్వీన్‌లు దేవుని వాక్యానుసారంగా బాప్తిస్మము తీసుకొని వారితో వచ్చిన మిగతా వారికి కూడా బాప్తిస్మ మిచ్చారు. వారందరికి జాన్ స్మిత్ సంఘు కాపరిగా నియమింపబడినాడు. బాప్టిస్టు చరిత్రలో ఇది ప్రధమ బాప్టిస్టు సంఘం అని చెప్పుకోవాలి. అమస్టర్‌డాంలో అనా బాప్టిస్టులు బలమైన సంఘాన్ని స్థాపించుకొన్నారు. బాప్టిస్టులు అనా బాప్టిస్టులు సిద్ధాంతాలలో సమీప సంబంధం కలిగినవారు.

అందువలన జాన్ స్మిత్ తనతో ఉన్న బాప్టిస్టులతో కలిసి అనా బాప్టిస్టు సంఘములో చేరాలని తలంచినాడు. కాని కొందరు దానికి అంగీకరించనందున థామస్ హెల్విన్ నాయకత్వములో 1612 ఇంగ్లాండు దేశం వెళ్ళి ఇంగ్లాండులో ప్రధమ బాప్టిస్టు సంఘాన్ని స్థాపించానారు. ఈ సంఘాన్ని జనరల్ బాప్టిస్టు సంఘముగా పిలిచారు. దేవుని అంగీకరించడానికి గాని లేక దేవుని రక్షణను నిరాకరించడానికి గాని మానవుడు స్వేచ్ఛ కలిగి వున్నాడని జనరల్ బాప్టీస్టులు విశ్వసించినారు.

1633లో లండన్ సంఘము నుండి కొందరు చీలి కాల్విన్ సిద్ధాంతమైన దేవుని సార్వభౌమత్వం అనే సిద్ధాంతాన్ని విశ్వసించి ఒక సంఘంగా ఏర్పాటైనారు. వీరిని పర్టిక్యులర్ బాప్టిస్టులు అని పిలిచారు. వీరు ఒకడు రక్షింపబడడంలో దేవునికి తప్ప మానవునికి ఎట్టి స్వేచ్ఛ లేదని విశ్వసించినారు.

బాప్టిస్టు సంఘ చరిత్రలో అమెరికా ప్రముఖ పాత్ర వహించినది. అమెరికా ప్రదేశానికి బాప్టిస్టు భావాలను తీసుకొని పోయి బాప్టిస్టు సంఘాన్ని స్థాపించుటలో రోజర్ విలియమ్స్ ప్రముఖ బాప్టిస్టు నాయకుడు.

1638 లో రోడ్‌ఐలాండ్‌కు వెళ్ళి అక్కడ బాప్టిస్టు సంఘాన్ని స్థాపించినాడు. ఈనాడు అమెరికా దేశములో కలిగియున్న మత స్వేచ్ఛకు జనకుడు రోజర్ విలియమ్స్ అని గ్రహించాలి. అమెరికా బాప్టిస్టు సంఘం ప్రొటెస్టాంటు సంఘాలన్నింటి కంటే సంఖ్యా పరంగాను, సేవాపరంగాను ప్రధమ స్థానాన్ని అలంకరించినది. దానికి కారణం బాప్టిస్టులు ఎన్ని హింసలు వచ్చిననూ తమ విశ్వాసాన్ని బట్టి భరించగలరు. హింసలను ఎదుర్కొని వాటిని జయించినప్పుడే సంఘం అభివృద్ధి చెందును. ఆదిమ క్రైస్తవ సంఘ చరిత్రను మనం పరిశీలిస్తే మనకు ఈ సత్యం

గోచరమగును. హింసలానంతరం ప్రథమ క్రైస్తవ సంఘము అనేక రెట్లు అభివృద్ధి చెందినట్లు మనం తెలుసుకోగలం. అలాగే అమెరికా దేశంలో కూడా 17వ శతాబ్ధంలో బాప్టిస్టు సంఘము అభివృద్ధినొందినది.

**రెవ. విలియం కేరి దొర గారు** (ఫాదర్ ఆఫ్ మిషనరీ మూవ్‌మెంట్) **అమెరికన్ బాప్టిస్టు సంస్థ ఏర్పడక ముందు బాప్టిస్టు సంఘ క్లుప్త చరిత్ర విలియం కేరి దొర గారిని గురించి**

1612 లో ఇంగ్లాండ్ దేశం నందు థామస్ ఎల్విన్ నాయకత్వంలో స్థాపించబడినది. ఈ సంఘాన్ని జనరల్ బాప్టిస్టు సంఘం అని పిలిచేవారు.

3-5-1792 లో ఇంగ్లాండ్‌లోని నాటింగ్ హెమ్ అనే స్థలంలో పెద్ద మీటింగ్ జరిగినది. ఆ మీటింగ్‌లో రెవ. విలయం కేరి గారు ప్రసంగించే అవకాశం దొరికినది. డా॥విలియం కేరి గారు మాట్లాడుతూ "Except Great thing from God, Attempt great things for God" అనే అంశం పై గొప్ప చారిత్రాత్మకమైన ఉపన్యాస మిచ్చినారు.

మీరు సర్వలోకానికి వెళ్ళి సర్వ సృష్టికి సువార్తను ప్రకటించుడి అని ప్రభువు ఇచ్చిన ఆజ్ఞను తీసుకొని కేరి గారు ప్రసంగించినారు. ఆ ప్రసంగాన్ని వినిన వారందరు ఉద్రేకపూరితులై పునరాలోచన చేసి తేది 2-10-1792లో బాప్టిస్టు మిషనరీ సొసైటీని స్థాపించుకొని విలియం కేరీ గారిని ఇండియా దేశంలో సేవ చేయుటకు మిషనరీగా పంపుటకు తీర్మానించుకొని 1793లో పంపియుండిరి. కేరీ గారితోటి 1) జాషువా 2) మార్ష్మన్ 3) విలియం వార్డ్ అనే ఈ ముగ్గురు కలకత్తాకు సమీపమున 14 మైళ్ళ దూరములో ఉన్న సిరంపూరులో స్థావరం ఏర్పాటు చేసుకొని గొప్ప సేవ చేసినారు. విలియంకేరీగారు బైబిల్‌ను పాక్షికం గాను, సంపూర్ణంగానూ, షుమారు 40 భాషలలోనికి తర్జుమా చేసియున్నారు. ఇండియా దేశంలో ఆయన అనేక నూతన విషయాలను ప్రవేశపెట్టినారు. ఆయన తరువాత ప్రపంచ వ్యాప్తంగా మిషనరీ ఉద్యమం బయలుదేరినది.

1818లో విలియం కేరీ గారు సిరంపూరు నందు స్థాపించిన విశ్వ విద్యాలయంలో నేటికిని ఉన్నత సేవలు జరగించబడుచున్నవి.

**విలియం కేరి గారి బిరుదులు :**

1) విలియం కేరీ గారు ఫాదర్ ఆఫ్ మోడ్రన్ మిషన్స్
2) ఫాదర్ ఆఫ్ మిషనరీ మూమెంట్, అనే బిరుదులు పొంది యున్నారు.

**కేరిగారి సిద్ధాంతం :** యెషయా - 54:2-3

**మరణం :** 8-6-1834లో విలియం కేరీ గారు ప్రభువు నందు నిద్రించి యుండిరి.

1993 నవంబర్ 13,14 తేదిలలో కలకత్తాలో జరిగిన నూరు సంవత్సరాల సెంటినరీ కి నేను డెలిగేటుగా వెళ్ళియున్నాను.

---

**....14వ పేజి తరువాయిభాగం**


ఎందుకు కనబడలేదు. ఆయన వెదికే వారికే కనబడతాడు ఉదయాన్నే వెదికారు కనబడ్డాడు. ఇంకో జవాబు ఏమిటంటే దూతలు చెప్పిన విధముగా ఆయన ముందుగా గలిలయకు వెళ్లాడు.

కనుక ప్రియులైన క్రైస్తవ మిత్రులందరిని నేను ప్రార్ధనా పూర్వకంగా వేడుకొనేది ఏమిటంటే మాట తప్పని యేసుని అబద్ధకునిగా చేయకండి ఆకాశము భూమి గతించునుగాని ఆయన మాటలు గతించవు. గుడ్‌ఫ్రైడే అనే మాటను తీసివేద్దాం. గుడ్‌వెన్స్‌డే అందామా అది కూడా తప్పే గుడ్ ఫ్రైడే, గుడ్ వెన్స్‌డే అనే దాంట్లో అర్థం లేదు. అయితే ఆ రోజుని అనగా యేసు సిలువ వేయబడిన రోజు ఆ బుధవారమును

**"ద డే ఆఫ్ రిడమ్షన్"**

"ద డే ఆఫ్ రిడమ్షన్" గా నామకరణ చేద్దాం ఎందుకంటే ఆ రోజునే పాపముల నుండి మనము విడుదల పొందిన దినము. కనుక విజ్ఞులయిన క్రైస్తవ ప్రియులందరు దీనిని ఆలోచించి క్రీస్తు అబద్ధికుడు కాదు. మూడు రాత్రులు మూడు పగళ్లు ఆయన చెప్పిన విధంగా భూగర్భంలో ఉన్నడని ఋజువుచేద్దాం. కనుక పునరుదాన దినమునకు ముందు వచ్చే బుధవారమును "ద డే ఆఫ్ రిడమ్షన్" గా ఆచరిద్దాం.

**గుడ్‌బై టు గుడ్‌ఫ్రైడే**



# బైబిలు అనువాదం

*సేకరణ* : **రెవ. డా. జోసఫ్ కొడవటికంటి**

ఒక సందేశాన్ని దాని మూలభాషలో కాక వేరొక భాషలో వ్యక్తీకరించే ప్రక్రియ అనువాదం లేక తర్జుమా. ఈ సందేశం గీతం కావచ్చు, పద్యం కావచ్చు, సంఘటన కావచ్చు, ఆజ్ఞలుకావచ్చు, ఉపదేశం కావచ్చు. అపరిచిత భాషలోని సందేశాన్ని అర్థం చేసుకోడానికి అనువాదం అవసరం.

నేడు మనకు పరిచయం లేని భాషల్లో కొన్ని వేల సంవత్సరాల క్రిందట వ్రాసిన వేర్వేరు గ్రంథాల సంకలనమే బైబిలు. ఈ గ్రంథాలు 'బైబిలు'గా తుది రూపంలోనికి రావడానికి సుమారు వెయ్యేండ్లపైనే పట్టింది. బైబిల్లోని గ్రంథాలను ప్రాచీన హెబ్రీ అరమేయ భాషల్లో (పాత నిబంధన), గ్రీకు భాషలో (క్రొత్త నిబంధన) వ్రాశారు. బైబిలు అనువాదం జరగకపోయినట్లయితే బైబిలు చదవడానికి నేడు మనం ఆ యా భాషలు నేర్చుకోవలసి వుండేది.

**బైబిలు అనువాదం – తొలి దశలు**

గ్రీకు భాష మాట్లాడే ప్రాంతాల్లో నివసించే యూదుల సౌలభ్యం కొరకు క్రీ.పూ. 250లో యూదు పండితులు హెబ్రీ లేఖనాలను గ్రీకు భాషలో వ్రాయడంతో బైబిలు అనువాదానికి నాంది పలికినట్లయ్యింది. ఈ అనువాదాన్ని సెప్టువజింటు అని పిలిచారు. యూదులు నివసించే ప్రాంతాల్లోని ప్రజలు మాట్లాడే భాషలో హెబ్రీ లేఖనాల నందించడం సెప్టువజింటు ముఖ్యోద్దేశమని స్పష్టమవుతోంది. హెబ్రీ భాషలోని యూదు లేఖనాలను గ్రీరు భాషలో వున్న క్రొత్త నిబంధనను కొన్ని వందలు భాషల్లోకి అనువదించారు. వీటిలో అతి ప్రాచీన భాషలు (కాప్టిక్, అరబిక్, లాటిన్, సిరియా భాషలు) కూడ వున్నాయి. ఈ అనువాదాలు వెనుక వున్న ఉద్దేశం సెప్టువజింటు అనువాదం వెనుక వున్న వుద్దేశమే : లేఖనాలను అందరూ తెలుసుకోవాలి.

**బైబిలు అనువాదం – తీరుతెన్నులు**

ఈ మధ్యకాలం వరకు రూపాత్మక సమపరివృత్తి (లేక, సాంప్రదాయక సమతుల్యత) పద్ధతిలో బైబిలు అనువాదాలు జరిగాయి. ఈ పద్ధతిలో మూలభాషలోని వ్యాకరణం పదజాలం అన్నీ యథాతథంగా మరో భషలోనికి తర్జుమా అయ్యేవి. ఈ పద్ధతి ప్రకారం చేసిన అనువాదం హెచ్చుతగ్గులు లేకుండా నిర్దిష్టంగానూ సంక్షేపంగానూ వుంటుంది. అయితే, ఏ భాషలోకైతే అనువదించారో ఆ భాషలోని (గ్రాహక భాషలోని) వ్యాకరణాన్ని వాక్యనిర్మాణ క్రమాన్ని వుపయోగించకపోతే, అనువాదప్రతి చాలా అసహజంగా అర్థరహితంగా వుంటుంది.

ఆకృతిక శైలికి అంత ప్రాముఖ్యత యివ్వకుండా పాఠకుల (లేక, శ్రోతల) అవసరాలకు తగిన విధంగా భావవ్యక్తీకరణలో వచ్చిన మార్పుల ననుసరించి బైబిలు ననువదించడం 1960లో ప్రారంభమైంది. బైబిలు అనువాదంలో ఇది మరో పద్ధతి. ఈ అనువాదం ప్రయోజనాత్మక సమపరివృత్తి మీద ఆధారపడిన అనువాదం. మూలభాషలోని నందేశానిన యథాతథంగా కాక భావాన్ని (అర్థాన్ని) మాత్రమై వ్యక్తీకరించడం ఈ పద్ధతి ముఖ్యోద్దేశం. ఈ పద్ధతిలో ఆకృతికన్నా ప్రయోజనం ముఖ్యం.

ఏ పద్ధతి ననుసరించి బైబిలు ననువదించినప్పటికి, బైబిలు అనువాదకులు విమర్శాత్మక లేక ప్రామాణిక హెబ్రీ గ్రీకు మూలప్రతుల నుపయోగించారు గనుక వారి అనువాదాలు కచ్చితమైనవి, విశ్వసనీయమైనవి.

**బైబిలు ఆంగ్లానువాదం**

బైబిలు ఆంగ్లానువాద చరిత్ర సుదీర్ఘమైనది, క్లిష్టమైనది కూడ. విలియమ్ టిండేల్ (క్రీ.శ. 1484 –1536) ప్రముఖ ఆంగ్ల అనువాదకుడు. ఇతనికి 'ఆంగ్ల బైబిలు పితామహుడు' అనే పేరు కూడ వుంది. ప్రజలందరూ లేఖనాలను అర్థం

చేసుకోవాలనేదే టిండేల్ ఆకాంక్ష. అయితే, మతోద్ధారణ కాలంలో వున్న రాజకీయపరమైన మతపరమైన వత్తిళ్ల మూలంగా బైబిలు ననువదించడానికి టిండేల్‌కు ఇంగ్లాండులో అనుమతి లభించని కారణంగా అతను జర్మనీ దేశానికి వెళ్లి అక్కడ క్రొత్త నిబంధన అనువాదాన్ని 1526 సంవత్సరం ఫిబ్రవరి నెలలో ప్రచురించాడు. ఎంతో విముఖత ఎదురైనప్పటికీ టిండేల్ మాత్రం పట్టువిడువక హెబ్రీ భాషలోని పాత నిబంధన గ్రంథాన్ని ఆంగ్లంలోకి అనువదించాడు. టిండేల్ 1530 సంవత్సరంలో పంచకాండాలను (ఆదికాండము - ద్వితీయోపదేశ కాండము) ప్రచురించాడు. 1536 సంవత్సరంలో టిండేల్‌ను మతవిరోధిగా తీర్మానించి అదే సంవత్సరం అక్టోబరు నెలలో అతనికి మరణశిక్ష విధించారు. టిండేల్ హతసాక్షి అయ్యాడు.

ఆంగ్ల బైబిలు అనువాదచరిత్రలో టిండేల్ అనువాదం ప్రముఖమైంది. ఈ అనువాద ఫలితమే కింగ్ జేమ్స్ వెర్షన్ బైబిలు ప్రచురణ (1611). ఇంగ్లాడు రాజైన జేమ్స్ (కింగ్ జేమ్స్) ఆదేశాల ప్రకారం కింగ్ జేమ్స్ వెర్షన్ బైబిలు రూపొందింది. ఆ కాలంలో వివిధ శాఖలకు చెందిన వేర్వేరు బైబిళ్లు వాడుకలో వుండేవి. ప్యూరిటన్లు జెనీవా బైబిలును, చర్చ్ ఆఫ్ ఇంగ్లాండువారు బిషప్స్ బైబిలును గ్రేట్ బైబిలును ఉపయోగించేవారు. ఇవన్నీ మూలభాషలోని లేఖనాల ఆధారంగా అనువదించిన బైబిలు ప్రతులే. కింగ్ జేమ్స్ బైబిలుకు ఆదిలో విముఖత ఎదురైనప్పటికి తుదకు ఈ బైబిలు ప్రజాదరణ పొందింది. ఆ తర్వాత అనేక శతాబ్దాలపాటు ఆంగ్లభాష మాట్లాడే ప్రాంతాలన్నిటిలో ఈ బైబిలు అధికారిక బైబిలుగా పేరు పొందింది. కింగ్ జేమ్స్ వెర్షన్ బైబిలునే స్టాండర్డ్ ఇంగ్లీష్ వెర్షన్ అని కూడ పిలుస్తారు.

కింగ్ జేమ్స్ వెర్షన్ బైబిలు రచనాశైలి సమతుల్యతా పద్ధతి ననుసరించి హెబ్రీ గ్రీకు మూలప్రతుల అక్షరార్థ అనువాదం కాబట్టి కొందరికి నేడు ఇది అపరిచితంగా కన్పిస్తుంది. అయినప్పటికి, బైబిలు అనువాదాల్లో నేటికీ అత్యధికంగా వాడుకలో ఉన్న బైబిలు కింగ్ జేమ్స్ వెర్షన్ బైబిలు మాత్రమే.

**బైబిలు - తెలుగు అనువాదం**

దక్షిణ భారతదేశంలోని ద్రవిడ భాషల్లో తెలుగు భాష ఒకటి. అన్ని ప్రధాన ద్రవిడ భాషల్లాగానే తెలుగుభాషకు స్వంత లిపి సాహిత్యం వున్నాయి.

తెలుగు బైబిలు అనువాదం పద్దెనిమిదవ శతాబ్దంలో ప్రారంభమైంది. 1727 సంవత్సరంలో ట్రాంక్యిబార్ మిషనుకు చెందిన జర్మన్ లూథరన్ మిషనరీ రెవ.డా.బెంజిమిన్ షుల్జ్ తెలుగులో క్రొత్త నిబంధన అనువాదాన్ని పూర్తి చేశాడు (ఈయన తమిళ హిందీ భాషల్లో ప్రవీణుడు). 1732 సంవత్సరం నాటికి షుల్జ్ పాత నిబంధన అనువాదాన్ని కూడ పూర్తి చేశాడు. అయితే షుల్జ్ అనువాదాలు ప్రచురణకు నోచుకోలేదు. 1742 సంవత్సరంలో జర్మనీకి చెందిన ఫిలిప్ పెబ్రిషియన్ అనే లూథరన్ మిషనరీ మద్రాసు స్థావరంగా అవిరళకృషి సలిపి బైబిలును తెలుగులోకి తమిళంలోకి తర్జుమా చేశాడు. అయితే ఇవి కూడ ముద్రణక నోచుకోలేదు. ఆ తర్వాత ఈస్ట్ ఇండియా కంపెనీ ఉద్యోగి కెప్టెన్ జేమ్స్ డాడ్స్ అనే స్కాటిష్ అధికారి బైబిలున తెలుగుభాషలోకి అనువదించినట్లు సూచనప్రాయంగా తెలుస్తోంది (1795). అయితే అలుపెరుగని సిరంపూరు మిషనరీలు డా.విలియమ్ కేరీ నేతృత్వంలో 1805 సంవత్సరంలో తెలుగు బైబిలు అనువాదానికి శ్రీకారం చుట్టారు. క్రొత్త నిబంధన అనువాదం 1811 సంవత్సరంలో ముగిసింది. 1812 సంవత్సరంలో తెలుగు బైబిలు అచ్చుయ్యే సమయంలో బైబిలు వ్రాతప్రతులు ముద్రణాలయం అన్నీ అగ్నిప్రమాదానికి గురయ్యాయి. మరలా సరిక్రొత్తగా బైబిలు అనువాదం ప్రారంభమయ్యింది. 1818 సంవత్సరంలో క్రొత్త నిబంధన ప్రచురణ జరిగింది. మూడు సంవత్సరాల అనంతరం పంచకాండాల (ఆదికాండము నుండి ద్వితీయోపదేశకాండము వరకు) ముద్రణ జరిగింది. లండన్ మిషనరీ సొసైటీకి చెందిన మిషనరీ అగస్టస్ డెస్‌గ్రాంజెస్ బైబిలును గ్రీకుభాషనుండి తెలుగులోకి అనువదించాడు. ఇతనికి టిప్పు సుల్తాన్ దర్బార్‌లో ఉద్యోగి అయిన ఆనందరాయుడు అనే మహారాష్ట్ర బ్రాహ్మణుడు సహాయకుడుగా పని చేశాడు. వీరిరువురూ కలిని క్రొత్త నిబంధనలో 1 కొరింథీ పత్రిక వరకు అనువాదం పూర్తి

చేశారు. ఇది ఇలా ఉండగా లండన్ మిషనరీ సొసైటీకి చెందిన ఎడ్వర్డ్ ప్రిచ్చెట్, అనే మిషనరీ ఆనందరాయుడు జాన్ గోర్డన్ అనేవారి సహాయంతో తెలుగు అనువాద కార్యక్రమాన్ని కొనసాగించాడు. అయితే, ప్రిచ్చెట్ 1824 సంవత్సరంలోను గోర్డన్ 1828 సంవత్సరంలోను మరణించారు. వీరిరువురూ పాత నిబంధనలో చాలా భాగాన్ని తెలుగులోకి అనువదించారు. 1831 సంవత్సరంలో మద్రాస్ కమిటీవారు ఆదికాండము మరియు నిర్గమకాండములను (1 నుండి 22 అధ్యాయాలు) ముద్రించారు. మద్రాస్ సివిల్ సర్వీసు ఉద్యోగి అయిన సి.పి.బ్రౌన్ కూడ బైబిలును తెలుగులోకి అనువదించాడు. బ్రౌన్ తెలుగుభాషలో ప్రావీణ్యుడు, తెలుగు వ్యాకరణాన్ని నిఘంటువును రచించిన పండితోత్తముడు. 1838 సంవత్సరంలో బ్రౌన్ అనువదించిన లూకా సువార్తను ప్రచురించడం జరిగింది.

1844 సంవత్సరంలో అనువాద సంఘం ఏర్పడింది. లండన్ మిషనరీ సొసైటీకి చెందిన మిషనరీలు ఆర్.డి. జాన్స్టన్, జె.డబ్లూ.గోర్డన్ (జె.గోర్డన్ కుమారుడు) అనేవారు బైబిల్లో చాలా భాగాన్ని తెలుగులోకి అనువదించారు. బ్రౌన్ తన అనువాదప్రతిని 1853 సంవత్సరంలో మద్రాస్ ఆక్జిలరీకి అందచేశాడు. బ్రౌన్ అనువదించిన తెలుగు బైబిలు వ్రాతపతిని లండన్‌లోని బైబిల్ హౌస్ గ్రంథాలయంలో భద్రపర్చారు. 1854 సంవత్సరంలో పాత నిబంధన ప్రచురణ జరిగింది. 1857 సంవత్సరంలో సవరించిన బైబిలును ప్రచురించారు.

వారు కాక మరికొందరు కూడ బైబిలును తెలుగులోకి అనువదించారు. జె.రెయిడ్ అనే లండన్ మిషనరీ సొసైటీ మిషనరీ అనువదించిన ఆదికాండము 1841 సంవత్సరంలోనే మద్రాస్ ఆక్జిలరీవారు ప్రచురించారు.

అయితే, ఆ తర్వాత అనువాద కమిటీ పని నిదానంగా సాగింది. క్రొత్త నిబంధన అనువాదం వచ్చేసరికి ఏ గ్రీకు మూలప్రతిని ఉపయోగించాలో వీరిలో వీరికి ఏకాభిప్రాయం కుదరలేదు. చివరికి, లండన్ మిషనరీ సొసైటీకి చెందిన ఎస్.వార్డ్లా, జాన్ హే అనేవారు ఈ కమిటీనుండి వేరై సవరించిన గ్రీకు ప్రతి ఆధారంగా స్వంతంగా క్రొత్త నిబంధనను అనువదించి 1856 సంవత్సరంలో ప్రచురించారు. ఈ అనువాదాన్నే మద్రాస్ ఆక్జిలరీవారు 1860లో ప్రచురించారు. పాత క్రొత్త నిబంధనలను కలిపి 1857 సంవత్సరంలో మద్రాస్ ఆక్జిలరీవారు ప్రచురించిన సంకలనమే తొలి తెలుగు బైబిలు.

తెలుగు క్రైస్తవ ఆదికవి చౌదరి పురుషోత్తము క్రొత్త నిబంధన అనువాదంలో ఎస్.వార్డ్లా, జాన్ హే అనేవారికి తన సహాయసహకారాల నందించాడు. చౌదరి పురుషోత్తము వ్రాసిన క్రైస్తవ గీతాలు తెలుగు క్రైస్తవ లోకానికి ప్రశస్తమైన ఆణిముత్యాలు. ప్రాచీన హెబ్రీ గ్రీకు ప్రతుల ఆధారంగా అనువదించిన తెలుగు బైబిలు సవరణ కార్యక్రమంలో జాన్ హేకు సహాయం చేయడానికి 1865 సంవత్సరంలో బైబిలు సొసైటీ మద్రాస్ ఆక్జిలరీవారు ఒక కమిటీని నియమించారు. జాన్ హే తెలుగు అనువాదానికి సంబంధించిన నియమావళిని క్రైస్తవ వేదాంత అంత్యప్రత్యయాలను (పదజాలాన్ని) సమీక్షించి వీటిని 1874 సంవత్సరంలో ప్రచురించిన బైబిల్లో ఆదికాండము గ్రంథపీఠికలో చేర్చాడు. ఆ తర్వాత, 1878 సంవత్సరంలో సవరించిన క్రొత్త నిబంధనను ప్రచురించారు. 1882 సంవత్సరంలో బైబిలు సొసైటీవారికి లండన్ మిషనరీ సొసైటీకి మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం హే 'ముఖ్య సవరణాధికారి' గా తన పూర్తి సేవలను బైబిలు సొసైటీకి అందించాడు. 1884 సంవత్సరంలో సవరించిన బైబిలు విడుదల అయ్యింది. దాదాపు ఇరవై అయిదేండ్లు తన శక్తిని సమయాన్ని తెలుగు బైబిలు అనువాదానికి వెచ్చించి అహర్నిశలు శ్రమించిన హే 1891 సంవత్సరంలో మరణించాడు. ఆ తర్వాత కూడా బైబిలు అనువాదం సవరణ కొనసాగాయి.

ఆ తర్వాత అప్పటివరకు ముద్రితమైన బైబిలు అనువాదాలను సవరించాలనే నిర్ణయాన్ననుసరించి 1904 సంవత్సరంలో ఆద్యంతాలు ఒకే శైలిలో ఉండేలాగా అనువాదాలన్నిటినీ సవరించి సరి క్రొత్త బైబిలును విడుదల చేశారు. అనంతరం, మళ్లీ సవరణతో కూడిన ప్రతిని తయారుచేయడంలో చర్చ్ మిషనరీ సొసైటీకి చెందిన డి.అనంతం బి.శీనయ్య అనేవారు లండన్ మిషనరీ సొసైటీకి

# యేసుక్రీస్తు మరణము ద్వారా క్రొత్తనిబంధన



డా. విక్రాంత్ కొడవటికంటి

క్రీస్తు చావు సామాన్యము కాదు. ఆయన సామాన్యుడు కాదు. ఆయన చనిపోగా వింతగా నాలుగు గొప్ప సూచనలు జరిగెను. అవేవనగా – 1. దేవాలయపు తెర పైనుండి క్రింది వరకు రెండుగా చిరిగెను. 2. భూమి వణికెను. 3. బండలు బద్దలాయెను. 4. సమాధులు తెరువబడెను (మత్తయి 27:51,52)

**లోకమును కొనుటకై క్రీస్తు చనిపోయెను**

ఈ లోకము నొక పొలముతో క్రీస్తు (మత్తయి 13:38లో) పోల్చెను. ఈ పొలములో చాలా పని జరుగు చున్నది. (మత్తయి 13:1–8 చూడండి). అయితే 13:25లో శత్రువు అనే వాడు వచ్చి మంచి విత్తనముల మధ్యనే గురుగులు విత్తి పోయెను అని తెలియవచ్చెను. అయితే మరియొకటి, అదే పొలములో నొక ధనమున్నట్టు యొకడు చూచి అది కావలెనని చెప్పి దానిని విడిచి పెట్టి వెళ్ళి తనకు కలిగినదంతయు అమ్మి గొప్ప పొలమును కొనెనని ఆశ్చర్యముగా ఈ అధ్యాయములో తెలియవచ్చెనది (13:44). క్రీస్తు గాక వేరొకడిట్లు చేయుటకు సాధ్యమవు తుందా? క్రీస్తు మాత్రమే తనకు కలిగినదంతయు అమ్మి సిలువ మీద క్రయముగా కట్టి తన రక్తముతో లోకమునే గొప్ప పొలమును కొనియున్నాడు. అది క్రీస్తు యొక్క అమూల్యమైన రక్తమే.

లోకమును కలుగజేసిన వాడు తానే. గొప్ప వెలకట్టి తానే దానిని కొనిన వాడాయెను. ఆయన అనేకముగా స్తోత్రములు కలుగునుగాక!

1. స్వరక్తమిచ్చి క్రీస్తు సంఘముగా కొనెను (అపొ. కార్య. 20:28). 2. ఈ పొలమనే లోకమును కొనియున్నాడు. (మత్తయి 13:44). 3. ప్రత్యేకముగా ప్రతి విశ్వాసి ఆ కొనబడిన సంగతి కనిపెట్టి ఆచరణలో నుంచ వలెను (1 కొరింథీ 6:19, 7:23)

**ముత్యము కావలెననియే క్రీస్తు చనిపోయెను**

క్రీస్తు ఈ గొప్ప లోకమనే పొలములో పని చేయునట్టు, సముద్రములో కూడ కృషి చేయుచున్నాడు. దానిలో తానొక కోత కోసికొనవలెనని ఆపేక్షించుచున్నాడు. కాబట్టి మత్తయి 13:47–50లో సముద్రములో వల వేయబడి నానావిధయు లైన చేపలతో నిండిన ఉపమానము వివరించెను.

1) సముద్రము యొక్క ఫలముగా ముత్యముగా దొరుకుచున్నది. క్రీస్తు సంఘము అన్యులలోనుండి దొరుకుచున్నదని దీని పాఠము.

2) అపాయము లేనిదే అట్టివి దొరకవు. మనుష్యులు ప్రాణాలకు తెగించి సముద్రములో దిగిపోయి ఆ చిప్పలని ఏరుకుని తీసుకు వస్తారు. అది సులభమైన పని కాదు. ఒక్కసారి తమ్మును మ్రింగగల పెద్దక్రూరమైన చేపలతో పోరాడి ఆ ముత్యములను పైకి తీస్తారు. సువార్త సేవ జరగనిదే సంఘము ఏర్పడదని దీని పాఠము. హల్లెలూయా!

3) శ్రమ ఫలముగా వేదనలో నుండి ప్రతి ముత్యము పుట్టునని చెప్పయుక్తమైనది క్రీస్తు వేదనలో సంఘము పుట్టెను.

4) ముత్యములో ఒక భాగము మరియొక భాగానికి వేరుగా నుండక వాక్యమనే దానికి మంచి సూచనగా నుండ ఆ ముత్యము యొక్క ఆమూల్య పదార్థముగానున్నది. ఆ

ముత్యమే క్రీస్తు సంఘానికి సాదృశ్యము. ముత్యము అమూల్యమైనదా? క్రీస్తు సంఘము కూడ అమూల్యమైనది. ఆ అమూల్యమైన ముత్యము కావలెనని క్రీస్తు తన అమూల్యమైన రక్తమును ధారపోసెను (1 పేతురు 1:18,19).

గనుక ఆ ముత్యము క్రీస్తు వేదన ఫలముగా లిఖించి నదని గమనించండి. అది ఒక పదార్థమైయున్నది. అలాగే క్రీస్తు సంఘమును ఆయన శరీరమనియు మందిరమనియు, ఆయన పెండ్లి భార్య అనియు ఎఫెసు పత్రికలో వర్ణింప బడినది.

**క్రీస్తు మన పాపములు క్షమించబడుటకై చనిపోయెను**

మత్తయి 26:28లో క్రీస్తు తన శిష్యులకు గిన్నె ఇచ్చినపుడు చెప్పినదేమనగా ఇది నా రక్తము అనగా పాప క్షమాపణ నిమిత్తము ఇది అనేకుల కొరకు చిందించబడు చున్నదని అనెను.

**క్రీస్తు చనిపోయినది క్రొత్త నిబంధనను స్థాపించుటకే**

ఇది అనేకుల కొరకు చిందించబడుచున్న క్రొత్త నిబంధన రక్తమని క్రీస్తు ఆనాడు పలికెను.

1. అది రక్తముతో ఆచరణలోనికి తేబడినది. ఆ రక్తము క్రీస్తు అమూల్యమైన రక్తము కనుక ఆ నిబంధన చిన్నది కాదు.

2. అది నిత్యమైనది ఎందుకనగా హెబ్రీ 13:20,21 లో నిత్యమైన నిబంధన రక్తమని రాయబడినది.

3. కాబట్టి కీర్తన 89:33,34 లో వ్రాయబడినట్లు ఆ నిబంధన అబద్ధము కానేరదు, మరియు ఎన్నడు రద్దుకాదు, మూడవదిగా అది మారిపోదు దేవునికి స్తోత్రము.

**గొర్రెల కాపరిగా క్రీస్తు చనిపోయెను**

యెషయా 53:10 చెప్పబడినట్లుగా మన విమోచనకై ఆలాగు అతని నలుగగొట్టుట యెహోవాకు ఇష్టమాయెను.
లేఖనములు నెరవేర్చుటకై క్రీస్తు చనిపోయెను
మనలను విడిపించుటకై క్రీస్తు చనిపోయెను

విమోచన క్రమధనముగా క్రీస్తు మనకొరకు చనిపోయెను అని తెలియుచున్నది మత్తయి 20:28

1. ఈ ప్రస్తుతపు దుష్ట కాలమునుండి క్రీస్తు తన చావు ద్వారా నమ్మినవారిని విడిపించెను (గలతీ 1:14).

2. పితృ పరంపర్యము నుండి విడుదల కలిగెను. (1 పేతురు 1:18,19) ఆ పాత దానిని విడిపించునట్లుగా క్రీస్తురక్తము పని చేసెను.

3. పాపములనుండి విడుదల పొందితివి (ప్రకటన 1:6) అవును క్రీస్తు విమోచన రక్తము నమ్మిన వారిని కడిగి స్వతంత్రలునుగా చేసినది.

4. పాపములనుండి కూడా విడుదల కలిగినదని రోమా 6:22 నెరవేర్చుతున్నది పాపములు అనగా కొమ్మలు పాపము అనగా దాని వేరు క్రీస్తు పాపము నుండి అనగా దాని శక్తినుండి నమ్మినవారిని విడిపించెను.

5. శిక్షా విధి లేదు. ఎందుకు లేదు? క్రీస్తు తన రక్తములో దానిని అనుభవించి మ్రింగి వేసెను క్రీస్తు యందున్న వానికిప్పుడు ఏ శిక్షా విధి లేదని రోమా 8:1 పలుకుచున్నది.

నమ్మిన వారు తమ స్వంత సొత్తు కాదు. విలువపెట్టి కొనబడిరి. ఏ క్రీస్తు వారిని విమోచించెనో ఆ క్రీస్తు తానే ఇప్పుడు వెల ఇచ్చినందున తన సొత్తుగా నమ్మినవారిని చేసికొనియున్నాడు. (1 కొరింథీ 6:19,20).

మనుష్యులను సంతోష పరచుటకు బదులు విశ్వాసి యిప్పుడు వెలతోకొనబడి ప్రభువునకే అన్నిటిలో విధేయుడై యుండవలెను. ఇంకెన్నియూ కలవుగాని వివరించ సమయమిప్పుడులేదు. క్రీస్తు చనిపోయినది ఎందుకు మత్తయి సువార్తలోనే దానికి జవాబు ఉన్నది. ఈ గొప్ప చావు యొక్క ఉద్దేశము మీయందు పూర్ణ సిద్ధికి వచ్చెనో రాలేదో మిమ్మును మీరే పరీక్షించుకొని వాక్యము యొక్క కాంతిలోనే సంగతి పరిష్కరించండి.

దేవుడు మిమ్ములను దీవించును గాక!

# ఆయనతో సహవాసము



శ్రీమతి మాధురి మరియన్

పరిశుద్ధత పాఠకులకు పునరుత్థాన పండుగ శుభాకాంక్షలు. దేవుడు మిమ్మును ఆశీర్వదించును గాక!

"ఆయనతో సహవాసము చేసిన యెడల నీకు సమాధానము కలుగును. ఆలాగున నీకు మేలు కలుగును" యోబు 22:21. దేవునితో సహవాసము ఎంతో సుందరంగా జీవితం ఆనందంగా వుంటుంది. యోబు దేవునితో సహవాసము చేసిన మనుష్యుడు. యోబు 1:1లో అతడు యధార్ధవర్తనుడు న్యాయవంతుడునై దేవునియందు భయభక్తులు కలిగి చెడుతనము విసర్జించినవాడు. అతడు అరుణోదయమున లేచి వారిలో ఒక్కొక్కని నిమిత్తమై దహనబలి నర్పించుచు వచ్చెను. యోబు నిత్యము ఆలాగున చేయుచుండెను. యోబు సంతోషముతో దేవుని సహవాసంలో వున్నాడు. దుఃఖములో కూడా దేవుని సహవాసంలో ఉన్నాడు. ఆయన సహవాసమును విడువలేదు. ఆయనను స్తుతించుట మానలేదు.

దేవునితో సహవాసం చేసెడి వారిని దేవుడు ఆశీర్వదించును. దేవుడు యోబును వారి ఇంటి వారికిని అతనికి కలిగిన సమస్తము చుట్టూ కంచె వేసెను. అతని చేతి పనిని దీవించుచు ఉండెను. యోబు ఆస్తి దేశములో బహుగా విస్తరించెను. మనం ఎప్పుడూ దేవుని సహవాసంలో ఉండాలి. ప్రార్ధనలో ఉండాలి, స్తుతిస్తూ ఉండాలి. వాక్యం ధ్యానిస్తూ ఉండాలి. దేవునితో సహవాసం బహు మాధుర్యంగా వుంటుంది. అందుకే మరియ దేవుని పాద సన్నిధి వెదకి ఆయన పాదముల దగ్గర కూర్చున్నది. లోకంతో స్నేహం మనిషికి విసుగు, కోపం, నిరాశ, వేదన కలిగిస్తాయి. అందుకే మార్త బహు తొందరపడింది. విసుకు చెందింది.

యోబు 1:20లో మనం చూసినట్లైతే యోబు జీవితంలోకి ఒక్కసారిగా కష్టాలు వచ్చాయి. కాని యోబు ఎప్పుడూ కృంగిపోలేదు, దిగులు పడలేదు. అప్పుడు యోబు లేచి తన పై వస్త్రమును చింపివేసి తల వెంద్రుకలు గొరిగించుకొని నేలమీద సాష్టాంగ నమస్కారము చేసి ఇట్లనెను. నేను నా తల్లిగర్భములో నుండి దిగంబరినై వచ్చితిని దిగంబరినై అక్కడికి తిరిగి వెళ్ళెదను. యెహోవా ఇచ్చెను యెహోవా తీసికొనిపోయెను. యెహోవా నామమునకు స్తుతి కలుగును గాక. ఈ సంగతులలో ఏ విషయమందును యోబు ఏ పాపము చేయలేదు. దేవుడు అన్యాయము చేసెనని చెప్పలేదు.

యోబు 1 నుండి 41 అధ్యాయముల వరకు ఎన్నో మాటలు శ్రమలు అవమానము నిందలు వచ్చాయో మనకు తెలుసు. కానీ అన్నింటిలో యోబు దేవున్ని మహిమ పరిచాడు. దేవుకై స్తుతి చెల్లించాడు. దేవుని సహవాసంలో వున్నాడు. ఆయన ప్రేమలో ఆనందించాడు. లోకానుసారమైన మనుష్యులు అయితే ఎప్పుడో చనిపోయేవారు. ఆయన సహవాసాన్ని వదిలి వేసేవారు. ఆయనను దూషించే వారు. కాని ఎవరు వున్నా లేకపోయినా నా జీవితంలో నా యేసు వుంటే చాలు అనుకొని ఆయనకు సాష్టాంగ నమస్కారము చేశాడు. యేసు ఒక్కడు వుంటే

మన జీవితములో ఈ లోకమంతా మన చేతిలో వున్నట్లే. సమస్తము ఆయన అధికారం క్రింద వున్నాయి. ఆయన మనకు తోడుగా వుంటే ఈ లోకమంతా మన తోడు వున్నట్లు.

కష్టాలు రాగానే శిష్యులు యేసుప్రభువును విడిచి పెట్టారు. మత్తయి 27:56 అప్పుడు శిష్యులందరు ఆయనను విడచి పారిపోయిరి. ప్రభువుతో వున్నప్పుడు ఎన్నో విందులు చేశారు. అద్భుతాలు చూశారు. ఆయన సహవాసంలో ఎంతో సంతోషంగా గడిపారు. కానీ కష్టాలు రాగానే యేసుని విడిచి వెళ్ళిపోయారు. కష్టాలలో భయపడ్డారు. బాధలకు వెనక్కి తగ్గారు. కాని యేసుని వెంబడించిన స్త్రీలు మాత్రం సిలువ వేయబడిన స్థలము వరకు ఆయనను వెంబడించారు. రాణువ వారు కోపగించానా, భటులు వెళ్ళగొట్టినా, ఆయన ప్రేమను రుచి చూచిన వారు జీవితంలో మేలులు పొందిన స్త్రీలు యేసు తల్లి మరియ, ఆయన తల్లి సహోదరియు క్లోపా భార్యయైన మరియయు, మగ్ధలేనే మరియయు యేసు సిలువ యొద్ద నిలుచుండిరి. ఎవరికీ వారు భయపడలేదు. కష్టాలలో వెనుదియ్యలేదు. మరణము వరకు ఆ స్త్రీలు యేసయ్యను ప్రేమించారు. సమాధిలో వుంచే వరకు ఆయనతోనే వున్నారు. 20 అధ్యాయంలో ఆదివారమున తెల్లవారు చుండగా ఇంకను చీకటిగానే వున్నప్పుడు మగ్ధలేనే మరియ పెందలకడ సమాధి యొద్దకు వచ్చి యేసు సమాధిలో లేకుండుట చూచి వెళ్ళి శిష్యులను పిలుకొని వచ్చింది. అందరూ లోపలికి వెళ్ళి చూచినా, మరియ మాత్రం సమాధి దగ్గరే వుండి ఆయన కోసం ఏడ్చుచూ వుంది. అప్పుడు యేసయ్య అమ్మా, ఎందుకు ఏడ్చుచున్నావని? ఎవరిని వెదకుచున్నావు? అని యేసయ్య ఆమెతో మొదటిగా మాట్లాడినట్లు చూస్తున్నాము. మొట్టమొదటిసారిగా యేసయ్య పునరుత్థానుడైన సమయంలో మరియతో మాట్లాడాడు. మరియకు కనబడినాడు. శ్రమయైనను యేసయ్యను విడువలేదు. సమాధి దగ్గరకైనా ఒంటరిగా వెళ్ళింది. ఆయన సహవాసం కోరుకుంది. ఆయన మాటలు వినాలని ఆశపడిన స్త్రీ కనుకనే యేసయ్య మరియను ఎక్కువగా ప్రేమించాడు. ఆమెను క్షమించాడు.ఆమెకో మొగచిహా మట్లాడాడు. ఆయన మొదటిగా ఆమెకే కనబడ్డాడు. యేసు ఆమెను చూచి మరియా అని పిలిచెను. మగ్ధలేనే మరియ వచ్చి నేను ప్రభువును చూచితిని, ఆయన నాతో ఈ మాటలు చెప్పెనని శిష్యులకు తెలియజేసెను. హల్లెలూయా, ఎంత ధన్యత గదా. ప్రియ స్నేహితులారా ప్రభువు కొరకు వీక్షించండి. ఆయన కనబడే వరకు వెదకండి.

ఆయన సహవాసంలో మనముంటే మన దుఃఖం సంతోషంగా మారుతుంది. మన నోటినిండా నవ్వును కలిగించేవాడు ఆయనే. మన సమస్యలకు పరిష్కారము చూపించేవాడు ఆయనే. యోబు కూడా అన్నీ శ్రమలలో దేవుని పాదాలు వదల లేదు. ఆయన సన్నిధి విడువలేదు. ఆయన స్నేహం విడిచిపెట్టలేదు. కనుకనే యెషయా 61:3లో సీయోనులో దుఃఖించు వారికి ఉల్లాస వస్త్రములు ధరింపజేయుటకును బూడిదెకు ప్రతిగా పూదండను దుఃఖమునకు ప్రతిగా ఆనంద తైలమును భారభరితమైన ఆత్మకు ప్రతిగా స్తుతి వస్త్రమును ఆయన మనకిచ్చును. యోబు 42:10, మరియు యోబుకు పూర్వము కలిగిన దానికంటే రెండంతలు అధికముగా యెహోవా అతనికి దయచేసెను. యెహోవా యోబును మొదట ఆశీర్వదించి నంతకంటే మరి అధికముగా ఆశీర్వదించెను. దేవుడు మనలనందరిని ఆశీర్వదించునుగాక! దేవుని సహవాసంలో మనమందరం వుందాము. ఆమేన్.



# అక్షరయజ్ఞం



శ్రీమతి కె. ప్రసన్న పరాక్రమ్

యోహాను సువార్త 7,8 అధ్యాయములు చదివి
ఇవ్వబడిన వాక్యము గుర్తించండి.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| లో | వ | న్ను | వ | టి | ను | లెం | ను |
| ప్పె | డు | లె | లు | చీ | క | జీ | క |
| వ | డిం | గు | నే | డు | ★ | గి | లు |
| గ | కు | పు | క | బ | వె | ను | డు |
| చె | లా | తో | వి | న | వా | ముం | ని |
| చు | రి | లో | న | ము | న | ★ | గు |

| జత చేయండి | |
|---|---|
| మోషే | హేబేలు |
| కయీను | ఏశావు |
| యాకోబు | హాము |
| షేము | మాగోగు |
| గోమెరు | రీఫతు |
| అష్కనజు | అహరోను |
| సొలొమోను | నాతాను |

**గత నెల జవాబులు : 1.** పజిల్ – లూకా సువార్త 23:28 (యేసు వారివైపు తిరిగి యెరూషలేము కుమార్తెలారా నా నిమిత్తము ఏడ్వకుడి. మీ నిమిత్తము మీ పిల్లల నిమిత్తమును ఏడ్వుడి). **2. జతచేయండి జవాబు** : 1) రూతు–బోయజు 2) మోషే–సిప్పోరా 3) అననీయ–సప్పీరా 4) ఇస్సాకు–రిబ్కా 5) లెమెకు–సిల్లా 6) ఆహాబు–ఎజెబెలు 7) దావీదు–మీకాలు.

అన్నీ సరైన సమాధానాలు వ్రాసిన వారు బి. భాగ్యమ్మ, జూ॥ఇంటర్, కావలి. (25/– రూ.లు పంపించటం జరిగింది. కొంతమంది ఫోన్‌ద్వారా చెప్పారు కానీ పజిల్ ఒక్కటే చెప్పారు. జతపరచండి కూడా పజిల్లో భాగమే కాబట్టి వారికి బహుమతులు పంపలేకపోతున్నాము. ఫోన్ ద్వారా చెప్పిన వారు, వారి ఉత్తరము ఆలస్యమైనప్పటికీ, ఫోన్ ద్వారా చెప్పిన తేదీనే పరిగణలోనికి తీసుకోబడును. కాబట్టి ఉత్తరము ద్వారా జవాబులు తప్పని సరి.

**గమనిక :** మీ సమాధానాలు లెటర్ ద్వారా కాని, ఫోన్ ద్వారా కాని మాకు తెలియజేయండి. ఫోన్ ద్వారా తెలియజేసిన వారు ఉత్తరము ద్వారా కూడా పంపవలెను. లేనిచే వారికి బహుమతి ఇవ్వబడదు. మీ సమాధానాలు పంపడానికి చివరి తేది – 01-05-2014 మా సెల్ నెం. – 9704255416, 8297715298. **(గెలుపొందినవారికి రూ. 25/– నగదు బహుమతి, ఎక్కువమంది విజేతలయితే లక్కీ డిప్ ద్వారా నిర్ణయించబడును.)**

**మా చిరునామా : బైబిల్ క్విజ్, ఎడిటర్, పరిశుద్ధత, పోస్ట్‌బాక్స్ నెం. 28, ఒంగోలు – 523 001**